# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21 , డిసెంబర్ 2024 16 పేజీలు


## ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి



2లో...

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారద దేవి**

ప్రభాతవార్త సుబేదారి : ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులకు ఆదేశించారు.



2 లో..

## చిన్న కాళేశ్వరం నిర్మాణ పనులను మార్చిలోగా పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాళేశ్వరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త : చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మార్చి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహదేవ్ పూర్ మండలం బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం వద్ద గోదావరి నుండి నీటిని తరలించడానికి 250 మీటర్లు వరకు తరలించడానికి చేపట్టిన పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



2 లో..

## ఆ పిహెచ్‌సికి సబ్ సెంటర్ భవనమే దిక్కు

- పదేళ్లుగా ఇబ్బందిని పట్టించుకోని వైనం
- అరకొర సౌకర్యాల మధ్య అవస్థలు
- స్థల కేటాయింపులో మీనమేషాలు
- పొంతన లేని లెక్కలతో కాలయాపన
- వైద్యశాఖ డైరెక్టర్ చూసినా కానరాని ఫలితం

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త: పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు ఎప్పటికప్పుడు పాలకులు చెపుతున్నా ఆచరణ విషయంలో కొన్ని సందర్భాల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ప్రధానంగా మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కొన్ని చోట్ల కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నా ప్రభుత్వ డొల్లతనానికి, పట్టింపులేని ధోరణికి క్షేత్ర స్థాయిలో అటు వైద్య వర్గాలకు ఇటు ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదన్నది అందరు చెప్పుకునే విషయమే.



16లో...

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

రఘునాథపల్లి, డిసెంబరు 20, ప్రభాతవార్త : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు.

## పురుగుమందు డబ్బాతో రైతు హల్చల్

**అధికారులతో కలిసి గుత్తేదారు వేధిస్తున్నాడని ఆరోపణ**

ఇనుగుర్తి,డిసెంబర్ 20, ప్రభాతవార్త పురుగుమందు డబ్బాతో రైతు హల్చల్ చేసిన సంఘటన శుక్రవారం మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే రైతు ఇస్లావత్ ఈర్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని రాముతండా పరిధిలో వీరారెడ్డిపల్లి తండానుండి రూప్లాతండాకు మధ్యలో మొరీలు గత 4 సంవత్సరాల క్రితం కుంగిపోయి వచ్చిపోయ్యే వాహానాలకు ఇబ్బందులు లేకుండా నాస్వంత పొలం నుండి ఇన్ని రోజులు రాకపోకలు జరిగాయని, గత ప్రభుత్వం బిటిరోడ్ మంజూరి కాగ ఇప్పుడు కొత్త మోరీలు వేస్తున్నారు.



16 లో..





# ఆ పిహెచ్‌సికి సబ్‌సెంటర్ భవనమే దిక్కు

మొదటి పేజీ తురువాయి..

ప్రధానంగా మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కొన్ని చోట్ల కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న ప్రభుత్వ డొల్లతనానికి, పట్టింపులేని ధోరణికి క్షేత్ర స్థాయిలో అటు వైద్య వర్గాలకు ఇటు ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదన్నది అందరు చెప్పుకునే విషయమే. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రవేశ పెడుతున్న వైద్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో సఫలీకృతం చేయాలన్న లక్ష్యంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పన దిశగా చూపుతున్న ఉదాసీనత విమర్శలకు దారితీస్తున్నది. గ్రామ స్థాయిల్లో ఏర్పాటు చేసిన సబ్ సెంటర్‌లను వెల్‌నెస్ సెంటర్‌లుగా అభివృద్ధి పరచి పల్లె దవాఖానాల పేరుతో వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిన తరుణంలో పిహెచ్‌సి స్థాయిలో ఉన్న ఆసుపత్రులకు భవన సముదాయం ఏర్పాటు లాంటి విషయంలో వెనకబడిపోతున్న పరిస్థితి ప్రజాప్రతినిధులు, అధికారుల పట్టింపులేని ధోరణికి నిదర్శనంగా కనబడుతున్నది. ఒక ఆరు పడకల ఆసుపత్రి (పిహెచ్‌సి)కి పక్కా భవన సముదాయం అందుబాటులో లేని పరిస్థితిలో విధిలేక సబ్‌సెంటర్ భవనంలో నిర్వహిస్తున్న దుస్థితి నెలకొని ఉంది. ఒక పిహెచ్‌సి నిర్వహణకు సరిపడని ఇరుకు భవనంలో యేళ్ల తరబడిగా ఆ ఆసుపత్రిని నెట్టుకొస్తు ఏరోజుకారోజు కష్టంగా కాలం గడుపుతున్నారు. పిహెచ్‌సి భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించామని గ్రామస్తులు, స్థలం సరిపడా లేదని వైద్యశాఖ వారు పరస్పర వైరుధ్య వాదనలతో భవన నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా సంవత్సరాలు గడుపుతున్నా సమస్య పరిష్కారం దిశగా గట్టిగా ధృష్టి సారించినవారు లేరు. అప్పుడప్పుడు సమీక్షా సమేశాల్లో, ఉన్నతాధికారుల సందర్శనల్లో భవన సముదాయ ప్రస్తావన వచ్చినప్పటికీ అప్పటికప్పుడే ఏదో ఒక హడావిడి చేసి విషయాన్ని అంతటితోనే వదిలేస్తున్నారు. నాలుగు మాసాల క్రితం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ బి రవీందర్‌నాయక్ స్వయంగా ఈ పిహెచ్‌సిని సందర్శించి భవన సముదాయ అవసరాన్ని గుర్తించినప్పటికీ ఇంతవరకు ఎలాంటి ప్రగతి కానరావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి. గతంలో పదేళ్ల క్రిందట గూడూరులో నిర్వహించిన పిహెచ్‌సిని ఇక్కడ సిహెచ్‌సి ఏర్పాటు తర్వాత అయోధ్యాపురం గ్రామానికి తరలించారు. కొంతకాలం పాటు ఓ ప్రైవేటు భవనంలో ఈ ఆసుపత్రిని నిర్వహించగా అద్దె చెల్లించలేని పరిస్థితిలో అదే గ్రామానికి చెందిన సబ్‌సెంటర్ భవనంలోకి ఈ పిహెచ్‌సిని తరలించారు. దాదాపు ఐదారేళ్లుగా పిహెచ్‌సి అదే సబ్‌సెంటర్ భవనంలో నిర్వహిస్తూ వస్తున్నారు. రోజుకో రకంగా వైద్య సేవల పరిధి విస్తరిస్తున్న క్రమంలో గత సంవత్సరం మహిళా ఆరోగ్య కేంద్రంగా కూడా ఈ పిహెచ్‌సిని గుర్తించి ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, సేవలు నిర్వహిస్తున్నారు. పక్కనే ఉన్న ఇదే మండలంలోని తీగలవేణి పిహెచ్‌సి విశాలమైన పక్కా భవన సముదాయంలో నిర్వహిస్తుండగా అయోధ్యాపురం పిహెచ్‌సి విషయంలో నెలకొన్న వెనకబాటు తనం ఈ ప్రాంత ప్రజలకు శాపంగా మారింది. రెండు బెడ్స్‌కే పరిమితమై ఇరుకుగా ఉన్న సబ్‌సెంటర్ భవనంలో పూర్తి స్థాయిలో కార్యాలయ నిర్వహణ పనులు సాధ్యపడక గూడూరు సిహెచ్‌సి ప్రాంగణంలో ఉన్న పాత పిహెచ్‌సి భవనంలో వైద్యులు, సిబ్బంది ఆన్‌లైన్ పనులతో పాటు సమావేశాలు, నివేదికల తయారీ వంటి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

### ఇంతకీ కేటాయించిన స్థలం ఎంత..?

అయోధ్యాపురం పిహెచ్‌సికి భవన సముదాయ నిర్మాణం కొరకు స్థలకేటాయింపు జరిగిందన విషయంలో పొంతన లేని సమాధానాలు వినిపిస్తున్నాయి. గ్రామంలోని 179/1 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని పలు అవసరాల నిమిత్తం ఐదేళ్ల క్రితమే కేటాయించడం జరిగిందని అందులో పిహెచ్‌సి భవన నిర్మాణం కొరకు కూడా స్థలం ఉందని గ్రామస్తులు చెపుతుండగా రెవెన్యూ వర్గాలు మాత్రం ఇందుకు భిన్నంగా తమ వాదన వినిపిస్తున్నారు. ఈ స్థలంలో డబుల్ బెడ్‌రూంల నిర్మాణం, క్రీడా ప్రాంగణం ఏర్పాటు కొరకు మూడెకరాలు కేటాయించామని, ఆ తర్వాత డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలు అక్కడ రద్దు చేసి అందుకోసం కెటాయించి ఒకటిన్నర ఎకరం స్థలాన్ని పిహెచ్‌సి కొరకు కేటాయించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ తులసీరాం చెపుతుండగా పిహెచ్‌సి కొరకు కేవలం 10 గుంటలు మాత్రమే కేటాయించారని రెవెన్యూ అధికారులు చెపుతున్నారు. దీనిపై స్పష్టత తెచ్చి పిహెచ్‌సి భవన నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని అధికారికంగా కెటాయించే దిశగా చర్యలు చేపట్టడంలో కొనసాగుతున్న జాప్యం నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. భవననిర్మాణ స్థల కేటాయింపు వ్యవహారం గురించి స్థానిక ఎమ్మెల్యే ధృష్టికి కూడా తీసుకుపోయినప్పటికీ ఇంకా కదలిక ప్రారంభం కాలేదు. భవన నిర్మాణానికి ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ దానిని లెక్క తేల్చడంలో నెలకొన్న స్థబ్దత వీడితే తప్ప ఈ సమస్య ఒక కొలిక్కి వచ్చే పరిస్థితి ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**సమస్య ఐటిడిఎ పిఓ ధృష్టికి....** అయోధ్యాపురం పిహెచ్‌సి భవన నిర్మాణ విషయంలో నెలకొని ఉన్న సమస్యను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రా ధృష్టికి తీసుకువెళ్లినట్లు ఆ పిహెచ్‌సి వైద్యాధికారి యమున తెలిపారు. కొత్తగూడ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారు సందర్భంగా పిఓకు ఈ విషయం వివరించగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారని, త్వరలో దాని ప్రాసెస్ ప్రారంభిస్తామని స్పష్టం చేసారని తెలిపారు. పిఓ సూచన మేరకు జిల్లా కలెక్టర్‌కు లేఖ సమర్పిస్తే స్థల సర్వే జరిపించే అవకాశం ఉందని, ఆ తర్వాత భవన నిర్మాణ ప్రక్రియ దిశగా వైద్యశాఖ ధృష్టి సారిస్తుందని వైద్యాధికారిణి తెలిపారు. ఇదిలా ఉండగా పిహెచ్‌సి భవన నిర్మాణం కొరకు అవసరమైతే సబ్‌సెంటర్ భవనం ముందు క్రీడా ప్రాంగణం కొరకు కేటాయించిన స్థలాన్ని కూడా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు వేరేచోట స్థలం ఉందని గ్రామ మాజీ సర్పంచ్ తులసీరాం తెలిపారు. ఏది ఏమైనా స్థల కేటాయింపు విషయంలో నెలకొని ఉన్న చిక్కుముడిని విప్పి సాధ్యమైనంత త్వరలో పిహెచ్‌సి భవన సముదాయ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

*గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:*



సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు శుక్రవారం సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారులకు అందజేశారు. గతంలో ప్రమాదానికి గురై ప్రవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యచికిత్స చేసుకున్న నిరుపేదరావు షేక్ రహిం యూనస్‌కు సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కృషితో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆసుపత్రి ఖర్చుల కోసం సిఎంరిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేయించడం జరిగిందని మండల అద్యక్షులు రామారావు తెలిపారు. మంజూరైన సిఎంరిలీఫ్ ఫండ్ 15000 రూపాయల చెక్కును అందించి సిఎంరిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, నియోజకవర్గ నాయకులు బాబులాల్‌నాయక్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## అమిత్‌షా వాక్యలను కాంగ్రెస్ వక్రీకరిస్తుంది

*గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టి స్వాతంత్ర్యమునకు పూర్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఏవిధంగా అవమానించిందో అని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటు సమావేశాలలో తెలియజేసే సందర్భాన్ని కాంగ్రెస్ పార్టి వక్రీకరించి దేశప్రజలను తమ అబద్దాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని బిజెపి మహిళామోర్చా జిల్లా అద్యక్షురాలు గుండెబోయిన నాగమణి ఆరోపించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పార్లమెంటులో రాజ్యాంగంపై జరిగిన చర్చపై నాడు బ్రిటీష్ గవర్నమెంటులో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించదలిస్తే వాటిని వ్యతిరేకిస్తు కాంగ్రెస్‌పార్టి నిరాహారదీక్ష చేయడం జరిగిందని, కాని బ్రిటీష్ ప్రభుత్వం దీక్షలను లెక్కచేయకుండా అంబేద్కర్ మాటలను గౌరవించిందని ఆమే పెర్కోన్నారు. ఆనాడు రాజ్యాంగపరిషత్‌కు జరిగిన ఎన్నికల్లో అంబేద్కర్‌ను ఓడించి అవమాన పరిచిన సంగతులు ఆయన జీవిత చరిత్ర చూస్తే తెలుస్తుందని సూచించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అంబేద్కర్‌ను గౌరవించి భారతరత్న బిరుదుతో గౌరవించిన సంగతి దేశప్రజలందరికి తెలిసిన విషయమేనన్నారు. దళితుల ఓట్లకోసమే జైభీం అంటుందే కాని దళితనాయకులకు, ప్రజలకు కాంగ్రెస్‌పార్టితో ఒరిగింది ఏమి లేదని విమర్శించారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ మండల సమితి

*గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:*

గార్లమండల నూతన ఎస్సైగా పదవిబాధ్యతలు చేపట్టిన ఎస్సై షేక్ రియాజ్ పాషను సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజి వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ నాయకులతో కలిసి ఎస్సైకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, జిల్లా నాయకులు పోతుల నరసింహారావు, మద్దివంచ మాజి ఉపసర్పంచ్ లావూడ్య భీముడు, తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

శుక్రవారం వరంగల్ మున్సిపల్ పరిధి లోని క్రిస్టియన్ కాలనీ, (లేబర్ కాలనీ) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లా ల 2 బిహెచ్కెనోడల్ అధికారు లు రాజేందర్, జి రామ్ రెడ్డి , తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి , మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఆర్ ఐ సునీల్, ఆర్ ఓ శ్రీనివాస్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం నిర్మాణ పనులను మార్చిలోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి మాసంలో డ్రై రన్ నిర్వహించాల్సి ఉందని పనులల్లో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడం ద్వారా సాగుకు నీరందించడానికి అవకాశం కలుగుతుందని తద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పంప్ హౌస్ లో విద్యుత్ సంబంధిత పనులను రానున్న మార్చి మాసం నాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటర్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, పనలు ప్రగతిపై ఎప్పటి కపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, తహసీల్దార్ కృష్ణ, డీఈలు సూర్యప్రకాశ్, ఉపేందర్, మెగా డిజిఎం వైవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఏసీపీ

*చిల్పూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామిని ఏసీపీ భీమ్‌శర్మ, రఘునాథపల్లి సిఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి ఆలయ చైర్మన్ శాశ్వత ధాత పొట్లపెల్లి శ్రీధర్‌రావు, పుష్ప గుచ్ఛ ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక దైవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, రమేష్, పోలీస్ సిబ్బంది వీరన్న,చారి, ఆలయ సిబ్బంది, రంగమ చార్యులు, కృష్ణమాచార్యులు, వీరన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేటీఆర్ పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచాలని చేసే కుట్రలు దుర్మార్గమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారు రేసు ద్వారా హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా పెంచిన కేటీఆర్‌పై ఇలాంటి దుష్ప్రచారాలు ఏమాత్రం సరికావని, మున్సిపల్ శాఖ మంత్రిగా, మాజీ మంత్రి కేటీఆర్ ఐటీతో పాటు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పరిపాలన చేస్తున్నది. ప్రజా సంక్షేమం కోసం పాలన చేయడం లేదు. ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పరిపాలనను గాలికొదిలేసి కుట్ర రాజకీయాలు చేస్తున్నదన్నారు. తెలంగాణ సాంస్కృతి చరిత్రపైన దాడి చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చినారు. తెలంగాణ గేయాన్ని మార్చినారు. తెలంగాణ ఉనికిని చరిత్రను మార్చే ప్రయత్నం కాంగ్రెస్



ప్రభుత్వం చేస్తుందని, తెలంగాణ వ్యతిరేకుల ఎజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం ఇది దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ఈ రేస్‌లో అవినీతి జరుగలేదని, స్వయంగా మంత్రి చెప్తుతున్నారు. కేవలం రూల్స్ వాయిలేషన్ మాత్రమే అంటున్నారు. దీనికి ఏబీసీ కేసు ఎలా వర్తిస్తుందో ప్రభుత్వం చెప్పాలన్నారు. ఈ రేసు ఫార్ములా అంశంపైన అసెంబ్లీలో చర్చ పెట్టామంటే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు ఎందుకు భయపడుతుందని, ఓటుకు నోటుతో పట్ట పగ్గలు దొరకని దొంగ రేవంత్ కుట్రపూరితంగా కక్షతో ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాపరంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో గుండు సున్న అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను పనులను ఆపివేసి టెండర్లను రద్దు చేశారన్నారు. గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్‌గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారు. టీయూఎఫ్ఐడీసీ నుంచి తెచ్చిన 50 కోట్ల నిధులపైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల నిర్మాణం టెండర్లు ఎదుకు రద్దయినవని, ప్రభుత్వ భూములు ఆక్రమణ భూ వివాదాలు, అవినీతి, పోలీస్ అక్రమ కేసులు అరాచకాలు పెరిగినవన్నారు. కోటి రూపాయల ప్రజాధనం వృదా చేసి ప్రజా సంఘాలకు ప్రజలకు ఉపయోపగడే ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌ను క్యాంప్ ఆఫీస్‌గా మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, మండల శ్రీనివాస్; శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

*చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. గ్రామానికి చెందిన బోనగిరి హైమ అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు 20వేల రూపాయలు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరయ్యాయి. అట్టి చెక్కును మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్; మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బాణోతు వీరన్ననాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, నాయకులు, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, ఇస్లావత్ వీరునాయక్, ఈర్ల శ్రీను, తేజావత్ శివ, తేజావత్ రాజు, రాంచంద్రు, బాలు, పోతురాజు బాలు, లావుడ్య శివరాజు, భూక్య నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమే హత్యకు కారణమా..!

**-అంకుషాపూర్ అడవిలో మహిళా దారుణ హత్య..!**

*కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని అంకుషాపూర్ అడవి ప్రాంతంలో మహిళా మృతదేహం లభ్యమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కమలాపూర్‌కు చెందిన ఫిర్యాదు దారురాలు కాల్వ దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తులో భాగంగా కాటారం డిఎస్‌పి గద్దం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, క్లూస్ టీం ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్ కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. మృతురాలు కాల్వ శైలజ(30)కు వివాహం జరిగిన 5సంవత్సరాలకు మనస్పర్థాల కారణంగా తను తన భర్తతో విడిపోయి తల్లి దగ్గర కమలాపూర్‌లో ఉంటున్నట్లు తెలిపారు. అప్పుడప్పుడు శైలజ చెల్లి అత్తగారి గ్రామం అయిన అంకుషాపూర్‌కు వెళ్లి వచ్చేదని, ఇదే క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 1:30ప్రాంతంలో పెల్ప్ బండలు తెస్తానని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. ఇట్టి విషయమై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో శైలజ తల్లి దుర్గమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుదారురాలు యొక్క అల్లుళ్లు ఆమెకు ఫోన్‌చేసి శైలజ మృతదేహం అనుమానస్పదంగా అంకుషాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో దొరికినట్లు చెప్పారు. ఈమేరకు వెంటనే ఫిర్యాది అక్కడకు చేరుకొని కూతురు శైలజ మృతదేహాన్ని గుర్తించి అంకుషాపూర్‌కు చెందిన ఇనుగాల రమేష్ అనునతడికి తన కూతురుతో అక్రమసంబంధం ఉందని, ఇట్టి విషయంలో చాలా సార్లు పంచాయతీలు జరిగాయని, అతని మీదనే అనుమానం ఉందని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈమేరకు ఇనుగాల రమేష్‌పై హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందని కాటారం సిఐ నాగార్జున రావు తెలిపారు.

## విద్యార్థులు గణితం పట్ల పట్టును సాధించాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్**

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*




విద్యార్థులు గణితం పట్ల పట్టును సాధించడం వల్ల ఉజ్వల భవిష్యత్తును పొందవచ్చునని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ అన్నారు. శుక్రవారం కళాశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును గణిత దినోత్సవముగా జరుపుకుంటామని ఆయన కడు పేదరికంలో పుట్టి ఉన్నత స్థానానికి చేరారని, భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఆయన సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు ముందుకు సాగాలని తెలిపారు. గణితశాస్త్ర విభాగం అధిపతి ఆర్.రుద్రాణి మాట్లాడుతూ రామానుజన్ జీవిత విశేషాలను తెలియజేస్తూ ఆయన సాధించిన ఘనత గణిత శాస్త్రంలో ఆయన స్థాయి ఇంగ్లాండ్ దేశం వరకు ఎలా వ్యాపించిందో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కే.సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఎస్.కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ డా.ఎం.సోమయ్య, డా.రాంబాబు, రహీముద్దీన్, డా.రాజీరు, డా.బి.గాయత్రి డా.డి.సంధ్య, ఎస్.రజిత, డా.పూర్ణచందర్, వీరన్న తదితరులుఎ పాల్గొన్నారు.

## డ్రంక్ డ్రైవ్‌లో నాలుగు రోజుల జైలు శిక్ష

*మహదేవపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలం ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్లబండి,గాడిపల్లి దేవేందర్ ఈనెల 15న మద్యం తాగి వాహనం నడుపుతుండగా మహదేవపూర్ పోలీసులకు వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టలో దొరికినట్లు తెలిపారు. కాగా శుక్రవారం రాళ్లబండి దేవేందర్‌ని కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ భూపాలపల్లి కోర్టు జడ్జీ యం.రామచంద్రరావు ముందు ప్రవేశపెట్టగా జడ్జీ అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష రూ.1,000/-జరిమానా విధించినట్లు తెలిపారు. కావున వాహనదారులు తాగి వాహనాలు నడుపవద్దని తాగి నడిపితే జైలు శిక్ష తప్పదని, రానున్న నూతన సంవత్సరం వేడుకల దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉధృతం చేస్తామని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు.

## ఆటో డ్రైవర్లను అరెస్టు చేయడం సరికాదు

*దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



ఆటో డ్రైవర్లను అరెస్టు చేయడం సరికాదని ఆటో యూనియన్ జాక్ జిల్లా నాయకులు మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్లు అసెంబ్లీ ముట్టడి సందర్భంగా తాడు మండల శాఖ అధ్యక్షుడు బూర రామకృష్ణను దుగ్గొండి పోలీసులు అరెస్టు చేసి పూచీపైన వదిలిపెట్టారు. ఈ సందర్భంగాయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరితే అరెస్టు చేయడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టిందన్నారు. ఆటో డ్రైవర్ కుటుంబాలకు న్యాయం చేయాలని, డ్రైవర్‌కుటుంబానికి ప్రమాదబీమా చెల్లించాలన్నారు. అధ్యక్షులు బూర రామకృష్ణ, ఉపాధ్యక్షులు వంగిరి గణేష్, వంగిరి స్వామి, వర్షిత్, దండు రాజు, స్వామి, బండి రాజు, సహాయ కార్యదర్శి అశోక్, కోశాధికారి కణకటి పోషాలు, ప్రచార కార్యదర్శి గోవిందు భాస్కర్, రామ్మోహనచారి, పొగాకు దేవేందర్, కొడగాని బాబురావు, వడ్డెపల్లి సాంబమూర్తి, అలువాల రాజు, బాబు, రవికుమార్, భానుప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితునికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష

**రూ.1000 జరిమానా**

*మహాముత్తారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

2018 లో కోర్కలకుంటకు చెందిన కాల్వ రాజేష్ అనే నిందితుడు అదే గ్రామానికి చెందిన మేడిపల్లి నరేష్ అను అతడికి జరిగిన కేసులో శుక్రవారం అసిస్టెంట్ సెషన్ జడ్జి జయరాం రెడ్డి , నిందితుడికి 2 సంత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 1000/ జరిమానా విధించినట్లు మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. ఇట్టి కేసును 2018 లో ఎస్సై ఎం రాజు నమోదు చెయ్యగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి రఫీ ఆధ్వర్యం అడవిముత్తరం ప్రస్తుత సబ్ ఇన్స్పెక్టర్ పి మహేందర్ కుమార్ , కోర్ట్ లైసింగ్ ఆఫీసర్ ఏఎస్సై జి. వెంకన్న , కోర్ట్ కానిస్టేబుల్ సంపత్ రెడ్డి సమయానికి సాక్షులను ప్రవేశ పెట్టి ట్రయిల్ ను విజయవంతంగా నడిపించడం జరిగిందని తెలిపారు. సాక్షులను సమయానికి ప్రవేశ పెట్టి ట్రయిల్ ను విజయవంతంగా నడిపించిన అధికారులను కాటారం డిఎస్పి గద్దం రామ్ మోహన్ రెడ్డి, కాటారం సీఐ ఈ నాగార్జున రావు, ప్రత్యేకంగా అభినందించటం జరిగిందని తెలిపారు.

## హోమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

*చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

లోక్‌సభలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలను నిరసిస్తూ చెన్నారావుపేట మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమితషా దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో భారత రాజ్యాంగంపై జరుగుతున్న చర్చ సందర్భంగా అంబేద్కర్ అనే పేరు బదులు ఏదైనా దేవుని పేరు స్మరించండి మీకు పుణ్యం కలుగుతుంది. స్వర్గానికి వెళ్తారని అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ మంత్రి అమిషాను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అంబేద్కర్ పేరును జపం చేస్తున్నారన్నారు. ఇలాంటి కుట్రకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఎనుగుతల నరేష్, జన్ను రమేష్, ఐలయ్య, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు జన్ను రవి, కలామ్స్ ఫైండేషన్ అధ్యక్షులు ఎండి. బాష్మియా, నాయకులు తాటికాయల మధు, చిలపాక ప్రవీణ్, కుక్కల నవీన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రోగులకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం వైద్య సిబ్బందిని ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైకప్పు లికేజి అవుతుందని, మరమ్మత్తులు చేపించాలని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి



తీసుకురాగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ రూమ్ లను తనిఖీ చేశారు. నూతన డైట్ మెనూ పరిశీలించి మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి గూడ బాగా చదువుతున్నారని అభినందించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పక్కన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్‌లో మాడా కార్యాలయం పునః ప్రారంభం

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

### తెలుపుతున్న గిరిజన వాసులు

### రాబోయే వారంలో గిరిజన దర్బార్

మహాదేవపూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో మహదేవపూర్ యొక్క పాత భవనాన్ని మరియు రెవిన్యూ కార్యాలయంతో మాత్రమే పని చేస్తున్న కార్యాలయాన్ని పై అంతస్తులో చేర్చడానికి కింది కార్యాలయాలు పునఃప్రారంభిస్తోందని అధికారులు శుక్రవారం తెలిపారు. ఏటిడిఓ కార్యాలయం, మేనేజర్ జీసీసీ భూపాలపల్లి, భూపాలపల్లి ప్రాంతంలో అభివృద్ధి పనులను సమీక్షించడానికి డిప్యూటీ ఈఈ మరియు ఏఈ , టిడబ్ల్యూ ఇంజనీరింగ్ విభాగం అని తెలిపారు. పరిసర ప్రాంతాల గిరిజన ప్రజల సౌకర్యార్థం మహదేవ్‌పూర్ ప్రాంతంలో కార్యాలయాల ఏర్పాటుకు చొరవ చూపినందుకు మంత్రికి ఐటిడిఏ నుండి ధన్యవాదాలు తెలిపారు. మహదేవ్‌పూర్ ప్రాంతం చుట్టుపక్కల గిరిజన పౌరులు అదే కార్యాలయంలో పిటిషన్‌ను సమర్పించేలా చూడడానికి రాబోయే వారంలో గిరిజన దర్బార్ కూడా ప్లాన్ చేయబడుతుందని తెలిపారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర

మల్హార్ రావు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం నుండి కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల నాగులమ్మ దేవస్థానం వరకు శుక్రవారం కోట నవీన్, నూతి శ్రీకాంత్ అనే అయ్యప్ప స్వాములు పాదయాత్రగా చేరుకొని నాగులమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాదయాత్ర నిర్వహించినట్లు స్వాములు తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

కాటారం, డిసెంబర్ 20, ప్రభావివార్త



కాటారం మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లిలో గోనే బాపు, గొనే వెంకటస్వామి తల్లి యొక్క దశదిన కార్యక్రమంలో పాల్గొని మన పల్లె మన కుటుంబం అనే నినాదంతో చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా వారి యొక్క కుటుంబానికి 16,800 రూపాయలు ఇవ్వడం జరిగిందని శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంటపల్లె లోని పెద్దలు యువకులు పాల్గొనడం జరుగుతుంది.

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ను భర్తరఫ్ చేయాలి

### మంథని నియోజకవర్గ అధ్యక్షులు

### బొడ్డు రాజబాబు డిమాండ్

కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు మాట్లాడుతూ.. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమీత్ షా ప్రసంగిస్తూ ఈ మధ్యన అంబేద్కర్ అనే పదం ఫ్యాషన్ అయిపోయిందంటూ హేళనగా మాట్లాడుతూ చిన్న చూపుతో అంబేద్కర్ ని అవమానించే విధంగా మాట్లాడిన ఆ మాటలను వెంటనే ఉపసంహరించుకోని, బేషరతుగా పార్లమెంట్ సాక్షి గా క్షమాపణ చెప్పాలని మంథని నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు, యువైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు లు డిమాండ్ చేశారు. దేశ సకలజనులకు సర్వహక్కులను ప్రసాదించిన గొప్ప మహనీయులు, సమాజానికి ఆరాధ్యుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని వారన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు సకల ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కులు , స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని వారు అన్నారు. హక్కుల పరంగా, బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని, అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని, ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని వారన్నారు. ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని సర్వోన్నతమైనటువంటి మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం తులనాడుతున్నారని అవేధన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి అమిత్ షా పై చట్ట పరమైన న్యాయ పరమైన చర్యలు తీసుకోవలని అన్నారు. దేశ ప్రజలకు అమీత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అమిత్ షా రాజీనామా చేయాలని బొడ్డు రాజబాబు డిమాండ్ చేశారు. యువై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు, తుడుందెబ్బ జయ శంకర్ భూపాలపల్లి సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పోసయ్యా, దళిత సంఘ నాయకులు కాల్వల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## క్రీస్తును ఆరాధిస్తూ కీర్తిస్తూ ఆనందించడమే క్రిస్మస్

కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



కాటారం డివిజన్ లోని ఫాస్టర్స్ ఆధ్వర్యంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య సమక్షంలో వారితో క్రిస్మస్ కేక్ కట్ చేపించారు. అనంతరం ఫాస్టర్స్ కి కేక్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్బంగా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. క్రైస్తవులు చేసుకునే పండుగలలో క్రిస్మస్ అత్యంత ముఖ్యమైనదని , లాటిన్ భాషలో క్రైస్ట్ అనగా క్రీస్తు, మాస్ అనగా ఆరాధన అంటే క్రీస్తును ఆరాధించి ఆయనను కీర్తిస్తూ ఆనందించడమే క్రిస్మస్ అని అన్నారు. అలాగే కాటారం మండల కేంద్రం లోని క్రైస్తవ సోదరా, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్స్ అబ్రహం, డేవిడ్ మార్, ఆడమ్, జీవరత్నం, బన్సీ లాల్, కుమ్మర అశోక్, ఆత్మకూర్ కుమార్, బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిభిరం

బయ్యారం,డిసెంబర్20,ప్రభాతవార్త:



బయ్యారం మండలం రామచంద్రాపురం ఉమ్మడి గ్రామపంచాయతీ నందు మాజీ ఎంపిటిసిలు గుగులోతు మంగిలాల్, ఎంపిటిసి గట్ల లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, కరుణ, గట్ల గణేష్ బిగ్ టివి ఆధ్వర్యంలో శ్రీ సత్య లయన్ చారిటబుల్ కంటి హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్, డాక్టర్ వీరన్న దంతవైద్యశాల, మెగామాటిక్స్ డయాగ్నోస్టిక్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 300మంది ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. మిగతా వ్యాదులకు 180మంది చూపించుకోవడం జరిగిందని, బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులు 100మంది పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ వైద్యశిభిరంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ షెఫర్డ్, శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రోయ్యూరు సురేష్, సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ ధరావత్ రెడ్డినాయక్, ప్రత్యేక అధికారి అఖిల, పంచాయతీ సెక్రటరీ రామస్వామి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ మాలోతు హర్షిత్‌నాయక్‌లు, బిగ్ టివి ప్రతినిధులు యశ్వంత్, వీరేందర్, నర్సింహరావు, శ్రీ సత్య హాస్పిటల్ మేనేజర్ బాలునాయక్, పిఆర్ఓ మోహన్‌నాయక్, క్యాంపు కోఆర్డినేటర్ రమేష్ పవర్, రాజశేఖర్, సతీష్, చందర్, నవీన్‌నాయక్, ఏఎన్ఎం సుజాత, భాగ్యలక్ష్మి, ఆశాలు అన్నపూర్ణ, కౌసల్య, అంజమ్మ, సాలి, భద్రమ్మ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# కుట్రల కాంగ్రెస్ కొత్త నాటకం

*డిసెంబర్ 20, ప్రభాతవార్త బాలసముద్రం*

:ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే కేటీఆర్ అరెస్ట్ అంటూ లీకులు, అసత్య ప్రచారాలు చేస్తూ కుట్రల కాంగ్రెస్ కొత్త నాటకాలకు తెర లేపుతోందని హనుమకొండ మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ విమర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడిపై బురద చల్లే ప్రయత్నం తప్ప మరొకటి లేదు అని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే కాంగ్రెస్ కేటీఆర్ గారిపై కేసు నమోదు చేసింది, ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అవినీతికి తావే లేదు, నిర్వహణ సంస్థకు సరైన, సక్రమ పద్ధతిలో డబ్బులు చెల్లిస్తే అక్రమమం ఎలా అవుతుంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాళేశ్వరం స్కాం అని, విద్యుత్ స్కాం అని, ఫోన్ ట్యాపింగ్ ఇలా ప్రతీ నెలా ఏదో ఒక అసత్య ఆరోపణలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక సంవత్సర కాలంలో 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలును మరిచిపోయింది అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలు అయిన మూసి,



లగచర్ల , హైడ్రాల పై వంటి ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్, కేటీఆర్ గారు పోరాటం చేస్తున్నారు. ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని మీరు అంటే.... అసెంబ్లీలో చర్చ పెట్టడానికి ముఖం చాటేసిన సీఎం, అక్రమ అరెస్టులు జరిగితే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో గల్లీ స్థాయి నుండి శాంతియుత ధర్నాలు రాస్తారోకోలు చేస్తాము అని హెచ్చరించారు.అన్ని దేశాల ప్రజలు ఈ రేసును వీక్షించారు. అంతర్జాతీయ ఖ్యాతి హైదరాబాద్‌కు వచ్చింది, ఇప్పుడు ఆ ఈ రేస్‌ను నిర్వహించకపోవడం వలన సదరు సంస్థ ప్రభుత్వంపై ఫిర్యాదు చేసింది. అసలు రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి అని అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు కబ్జాలకు తెగబడుతున్నారు, ఈ జిల్లా మంత్రుల తీరు ఏమో ఆజంజాహి మిల్లు జాగా, వేముల వాడ కోడెల లొల్లి నడుస్తోంది అని విమర్శించారు. అనంతరం ముఖ్యుల సమావేశాన్ని నిర్వహించారు.




## ప్రవర్తన మార్చుకోండి, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

**రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి**

*డిసెంబర్ 20, ప్రభాతవార్త బాలసముద్రం*



:శుక్రవారం మధ్యాహ్నం హన్మకొండ పోలీస్ స్టేషన్లో ఏసిపి దేవేందర్ రెడ్డి హనుమకొండలోని రౌడీ షీటర్లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. గతంలో హనమకొండ నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగింది. ఈరోజు హనుమకొండ సిటీలోని సుమారు 35 మంది రౌడీ షీట్లను పిలిపించి మంచి ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడ వద్దని, సత్ప్రవర్తన కలిగి ఉంటే పెట్టిన రౌడీషీట్లు ఎత్తివేస్తామని ఏసీపీ దేవేందర్ రెడ్డి వారికి హిత బోధ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ లా అండ్ ఆర్డర్ సిఐ వై. సతీష్, ఎస్సైలు అశోక్, సతీష్, కిషోర్ లతోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

డిసెంబర్ 20, ప్రభాతవార్త బాలసముద్రం :శుక్రవారం సాయంత్రం 6 గంటలకు వరంగల్ టు డిపో నుండి నుండి భక్తుల సౌకర్యార్థం అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. విజయభాను మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్రాలకు బస్సుకు సరిపోను ప్రయాణికులు ఎప్పుడైనా సరే ఒక గ్రూపుగా వచ్చి బుక్ చేసుకుంటే తప్పకుండా బస్సును ఏర్పాటు చేస్తామని అన్నారు. అరుణాచలం కు బయలుదేరిన సూపర్ లగ్జరీ బస్సు రేపు కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూసుకొని అటు నుండి అరుణాచలం వెళ్తుందని అన్నారు. అక్కడ గిరి ప్రదక్షిణ అనంతరం తిరుగు ప్రయాణంలో ఆదివారం ఉదయం బయలుదేరి బీచుపల్లి హనుమాన్ టెంపుల్, గద్వాల జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని తిరిగి సోమవారం హన్మకొండ కు చేరుతుందని తెలియజేశారు.



అరుణాచలానికి వెళ్లే భక్తులకు పెద్దలకు 4500, పిల్లలకు 3000 గా ధర నిర్ణయించేట్లు తెలియజేశారు. కాబట్టి భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్, వరంగల్ టు డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న , ఎం.ఎఫ్ అమల, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, మరియు డిపో సిబ్బంది అరుణాచలం వెళ్ళు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యావిభాగం ) డిసెంబర్ 20:*

హనుమకొండ జిల్లా కేంద్రం లోని ఏకశిలా పార్క్/ ధర్నా చౌక్ వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె దీక్ష శిబిరాన్ని వరంగల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు సీతంపల్లి రవీందర్ సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీతంపల్లి రవీందర్ మాట్లాడుతూ గత గత 16 రోజులుగా పాఠశాల విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు వెళ్లడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిందని, ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చి, సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, జాయింట్ సెక్రెటరీ నరసింహచారి, శ్రీనివాస్ సమ్మిరెడ్డి, సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు.. సెంట్రల్ డిసిపి షేక్ సలీమా

*ప్రభాతవార్త సుబేదారి:*

వరంగల్ మహానగరంలో నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని .. హనుమకొండ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా గారు అన్నారు.. శుక్రవారం హనుమకొండలోని(సుబేదారి) హౌసింగ్ బోర్డ్ కాలనీలో హనుమకొండ ఏసిపి కె. దేవేందర్ రెడ్డి గారు ముగ్గురు ఇన్స్పెక్టర్ లు సుబేదారి ,హనుమకొండ, కే యు సి, లతో కలసి సైబర్ క్రైమ్ , మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు డ్రగ్స్,గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా... ఎవరైనా అనుమానితుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చుని స్థానిక కాలనీవాసులకు అవగాహన కల్పించిసంబంధించినవి, పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేయడం జరిగింది. కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఎవరైనా అనుమానం కలగే విధంగా ఉన్నట్లు గుర్తించి నట్లయితే .కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లకు తెలియపరచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 20 టూ వీలర్స్ ,6 ఆటోలు ని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ ఇన్స్పెక్టర్ వై సతీష్., యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ రవికుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు 10, 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం తరగతులకు హాజరు కావాలి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం)డిసెంబర్ 20: ఈ*

ఆదివారం డిసెంబర్ 22 వ తేదీన అంబేద్కర్ సర్వత్రిక విశ్వవిద్యాలయం తరగతులను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్మరియు కోర్సు కోఆర్డినేటర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆచార్య జ్యోతి తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఎ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటోనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లీలి!ళ్లీ మరియు తీలి!ళ్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ హాజరు కావలసిందిగా కోరనైనది

## మల్లికాంబ మనోవికాస వికలాంగు లను ఆదరించడం వారికి తోడ్పాటును అందించడం

### ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి

*ప్రభాతవార్త సుబేదారి:*

మానసిక వికలాంగులను చేరదీసి వారిని ఆదరించడం వారి అభ్యున్నతికి తోడ్పాటునందించడం మహోన్నతమైన విషయమని హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శ్రీమతి సత్యశారద దేవి పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ పట్టణం బాలసముద్రంలో రామోజీ ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో నిర్మించిన మల్లికాంబ సంస్థ నిర్వహిస్తున్న మల్లికాంబ మనో వికాస కేంద్రంను జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి పూర్వపు ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, పద్మాజ రెడ్డి దంపతులతో కలిసి సందర్శించి మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నిర్విహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద దేవి మాట్లాడుతూ మల్లికాంబ సంస్థ మానసిక దివ్యాంగులను ఆదరించి వారికి కావలసిన సదుపాయాలను దాతల సహకారంతో అందించడం అభినందనీయమని తెలిపారు. వారికి భవిష్యత్తులో మరింత సాంకేతికతతో బదిర్కులెన చిన్నారులకు శిక్షణను



అందించాలన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొన డం మంచి అవకాశంగా భావిస్తున్నానన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభాకరెడ్డి మాట్లాడుతూ తాను 2001 సంవత్సరంలో వరంగల్లు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో సంస్థ వ్యవస్థాపకురాలు బండా రామలీల నలుగురు పిల్లలను తీసుకువచ్చి మాకు స్థావరం కావాలని అడగడంతో పరిశీలించి ప్రభుత్వ అనుమతితో స్థలంను కేటాయించడం జరిగిందని అప్పటి నుండి సంస్థ వారు క్రమశిక్షణతో నడుపుతూ నేడు 220 మంది విద్యార్థీని, విద్యార్థులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నిర్వహణను చూసి అకాల వర్షాలతో కూలిపోయిన భవన స్థానంలో రామోజి ఫౌండేషన్ వారు రూ.70 లక్షలతో భవనం నిర్మించి ఇవ్వడం వారి సేవా దృక్పదానికి నిదర్శనం అని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్య పాండురంగారావు, జె.డి.సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, మల్లికాంబ సంస్థ నిర్వాహకులు కె.పద్మజా ప్రభాకర్‌రెడ్డి, బండా రామలీల, ప్రొఫెసర్ పద్మ, కోవడం కళ్యాణ్, బండా సదానందం, యాదగిరి, హనుమకొండ, వరంగల్ జిల్లా సిడబ్లూసి, విద్యార్ధినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురయ్యకు ఘన సన్మానం

*ప్రభాతవార్త సుబేదారి :*

వరంగల్ నగసుబేదారిర్సు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు (సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్) ఈ కొమురయ్యను సన్మానించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్సు సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరైన వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు నూతనంగా కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీని అనుకున్నారు. కమిటీ అకాడమిక్ అడ్వైజర్ గా సీనియర్ ఉపాధ్యాయులైన ఆడేపు రవీందర్, గౌరవ అధ్యక్షులుగా ఎం. భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం బిక్షపతి, కోశాధికారిగా రంగాచారి, ఆర్గనైజర్ గా సిహెచ్. సంపత్, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సెక్రటరీగా కె.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా హేమంత్, రాజమోళి, ప్రగతి కుమార్, కళావతి, వెంకట్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# నిరుద్యోగ యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ

జిల్లా లో ఈ నెల చివర్లో స్కిల్ సెంటర్ ప్రారంభం.

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

**ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లా లోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ (టాస్క్) ద్వారా ఈ నెల చివర్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి) అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను మరియు ప్రభుత్వం అకాడెమియా ల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు.రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తో యువత ఉద్యోగాల సాధించడానకి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల



నైపుణ్యాలను టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్ల ఇట్టి శిక్షణ తరగతులకు డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ వంటి కోర్సులు చదివి 18 నుంచి 35 ఏళ్ల లోపున్న అభ్యర్థులు, ఆసక్తి కలిగినా వారు తమ విద్యార్హత ధ్రువ పత్రాలతో ఈ నెల 23 సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా ఉపాధి కల్పన అధికారి, ములుగు జిల్లా కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాలకు 8886220324 9440348961 నెంబర్లకు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోగా సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యాలయం ప్రారంభం

ప్రభుత్వ పథకాలను పక్కాగా అమలు చేయాలి

ఉద్యోగులు నిబద్ధతతో విధి నిర్వహణ చేపట్టాలి

ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

ములుగు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు



**ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా.. కార్యాలయాన్ని ప్రారంభించినారు. ములుగు టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు గారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఉద్యోగస్తులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలుపరచుటలో ముందంజలో ఉంచి మన జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని కోరినారు, ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా నేను మీ వెంట ఉంటాను అని హామీ ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో పోలు రాజు అధ్యక్షులు మాట్లాడుతూ కలెక్టర్ కలెక్టర్ గారు యూనియన్ కి ఈ భవనాన్ని కేటాయించినందుకు మరియు మరియు కలెక్టర్ గారు స్వయంగా వచ్చి ప్రారంభించినందుకు వారికి ఉద్యోగులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఎం సంపత్ రావు గారు, ఎంపీడీవో ఆర్.రామకృష్ణ గారు , డి డబ్ల్యూ ఓ శిరీష గారు మరియు టీఎన్జీవోస్ యూనియన్ కార్యదర్శి శ్రీమతి మేడి చైతన్య మరియు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ షఫీ సర్కార్ గారు, కోశాధికారి భూక్యలాల్ నాయక్, కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ , రాంగోపాల్, సునీత, శ్రీవాణి , సరిత, జైసింత, ఆర్గనైజ్ సెక్రెటరీ,ప్రదీపు అనీల్, ప్రశాంత్, ఉదయ్ కుమార్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సిహెచ్ రాజు, భాస్కర్, అనిల్ కుమార్, రమాదేవి, రవీందర్ యశ్వంత్, నాగార్జున రఘు ప్రసాద్, యుగంధర్ రెడ్డి, శ్రావ్య ఉదయ్ కుమార్ రెడ్డి ప్రశాంత్ మరియు టీఎన్జీవోస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే కేటీఆర్ పై కేసులు

టిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోవింద నాయక్

ములుగు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

**ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు గౌరవ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈ రేసింగ్ అరెస్టుపై జిల్లా పార్టీ కార్యాలయంలో ములుగు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలేపు శ్రీనువాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ములుగు మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ 420 కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలు ప్రశ్నించినందుకే అక్రమ కేసులా! కేటీఆర్ ను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపందచర్య.. బిఆర్ఎస్ పార్టీ పక్షాన త్రీవంగా ఖండిస్తున్నాం.. కారు రేసింగ్ హైదరాబాద్ ప్రఖ్యాతి ని పెంచాలని ఉద్దేశంతో గౌరవ అప్పటి మాజీ మున్సిపాలిటి, ఐటీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు గారు తిసుకువస్తే.. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చేస్తూ ఈ ఫార్ములా కేసులో ఆక్రమ ఇరికించే ప్రయత్నం మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన త్రివంగా ఖండిస్తున్నమని హెచ్చరించారు..ఇది కేవలం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అరెస్టులు చేస్తు భయబ్రాంతులకు గురిచేస్తున్నారు... ఇలాంటి తాటాకు చంపులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదు.. రాజశేఖరరెడ్డి, చంద్రబాబు లాంటి హేమాహేమీ నాయకులతో కేసీఆర్ గారి నాయకత్వంలో కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం.. రేవంత్ రెడ్డి లాంటి చిట్టి నాయకులకు భయపడే వాళ్ళం కాదు... ఈ చిట్టి నాయుడు ఒక లెక్కనా! కాంగ్రెస్ ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే, మీరు పెట్టింది అక్రమ కేసు కాకపోతే.. వెంటనే అసెంబ్లీలో ఫార్ములాఈ అంశం పైన చర్చ చేయాలని కోరుతున్నాం. మీ 420 హామీలను కేటీఆర్ గారు ప్రశ్నిస్తున్నారు కాబట్టే ఈ అక్రమ కేసు పెట్టారు. ఇలాంటి పిచ్చి చర్యలు మానుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మోరే రాజన్న, గడ్డమీది భాస్కర్, సానికొమ్ము అదిరెడ్డి, రాందాస్, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, అన్న తిరుపతి, దేవేందర్ రావు మాసిపెద్ది, చోటే మియా, మొర్రి రాజు, చింతం రాజు, గజ్జి నగేష్, వీర గంటి మహేందర్, సాంబయ్య, పాల్గొన్నారు...



## ములుగు వార్త

# విద్యార్థులకు ఉచితంగా "ప్రజాకవి కాళోజీ " సినిమా ప్రదర్శన

సినిమా డైరెక్టర్ ప్రభాకర్ జైనీ



**ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సహకారం తో "ప్రజాకవి కాళోజీ " సినిమా ను ములుగు జిల్లా కేంద్రం లోని తిరుమల కళామందిరులో ఈ నెల 23 నుండి 29 వరకు ప్రతిరోజు ఉదయం సమయంలో విద్యార్థుల కోసం ఉచితంగా ప్రదర్శించ బడుతుందని సినిమా డైరెక్టర్ ప్రభాకర్ జైనీ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యాశాఖ డైరెక్టర్ ఈ వీ నర్సింహా రెడ్డి (ఐ.ఏ. యస్ ) ఇప్పటికే ములుగు జిల్లా డీఈఓ కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాకవి కాళోజీ జీవితం చరిత్ర నేటి విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యం తో ఆయన పేరు తో తీసిన ఈ సినిమా ను విద్యార్థుల కోసం ఉచిత ప్రదర్శన చేస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సైతం తమ తమ పాఠశాల విద్యార్థులకు ప్రజాకవి కాళోజీ సినిమా చూపించే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

# ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

*ములుగు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు జంగాలపల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ జంగాలపల్లి మరియు రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య సేవల కొరకు, వచ్చిన రోగుల తో మాట్లాడుతూ, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రాయినిగూడెం ఆరోగ్య కేంద్రంలో నీ మందుల నిల్వ ఉన్న గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకుని మందుల నిల్వల రిజిష్టర్ను పరిశీలించారు. అందుబాటులోని మందులను ముందస్తుగానే ఇండెంట్ పెట్టుకుని మందులు లను సమకూర్చుకోవాలని సిబ్బందికి తెలిపారు. రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించి, పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల ఇన్ పేషెంట్ వార్డును కూడా పరిశీలించారు. అటు తర్వాత ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికనీ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్లకు, సూపర్వైజర్ , ల్యాబ్ టెక్నీషియన్స్ , స్టాఫ్ నర్స్ , ఆరోగ్య కార్యకర్తలు మరియు ఇతర సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, సమయ పాలన పాటించకుండా, మెరుగైన వైద్య సేవలు అందించని సిబ్బందిపై మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను 100 లక్ష్యాలను సాధించని మరియు నిర్లక్ష్య ధోరణి ఉన్న సిబ్బందిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందినీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్. నవ్యరాణి ,డాక్టర్. నాగ అన్వేష్ ,డాక్టర్. శ్రవణ్, సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ, సూపర్వైజర్ నిర్మల మేరీ, స్టాఫ్ నర్స్ సత్యకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ సుజాత, ఆరోగ్య కార్యకర్త శ్రీలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలగలంచరోడ్డు,,జరభద్రం

**మోన్ననె రోడ్డుప్రమాదంలో 30 మందికి తీవ్రగాయలు**

**మినిజాతర వస్తొంది మరీ**

**రోడ్డుమరమ్మత్తుపై పట్టింపే లేదు**

**ప్రతీరోజు ఏదోక వాహనం బోల్తాపడటం**



**తాడ్వాయిప్రభాతవార్త(డిశంబర్20)** జలగ లంచరోడ్డు ప్రమాదకరంగ మారింది. వాహనాలు ఎదురెదురుగ వస్తె డీకొట్టడమో, లేకబోల్తాపడటమో జరుగుతుంది మొన్ననె బస్సు,లారీ డీకొన్నప్రమాదంలొ 30 మంది బస్సులోని ప్రయణికులకు కాళ్ల చేతులు తీవ్రగాయలయ్యాయి. ఇప్పుటికి వాల్లకువైద్యంచేయించిన వాల్లేకరువయ్యారు ఇందులొ తాడ్వాయి మండలం లోనిస్కూళ్లకు చెంది ఉపాద్యాయులు ఉన్నారు. క్షేతగాత్రులుగానె ఉన్నారు. ఇలాగే జలగలంచ రోడ్డువద్ద ఏదోకప్రమాదం జరుగుతుంది ఈరోడ్డుపై దృష్టిపెట్టిన నాదుడెకరువైనాడు అంటున్నారు. ఇప్పటికైన జలగలంచరోడ్డును పట్టించు కోని మరమ్మత్తులు చేపట్టుండి మేడారంలొ మినిజాతర ఇంకా నెలరోజులె ఉంది. వాహనాలరద్దీ బాగాఉంటుంది .తాడ్వాయి సమీపంలోగల జలగలంచ వాగుపై రోడ్డంతా కొట్టుకుపోయింది. ఈఏడాదిజూలై కురిసిన బారీవర్షాలకు పోయినరోడ్డుకు మరమ్మత్తులు లేకుండాపోయింది. హైవెరోడ్డు అయినందున వాహనాలరద్దీ బాగా ఉంటుంది. ప్రతీరోజు ఏదోకప్రమాదం జరుగుతుంది. వాహనాలు బోల్తా పడటం, జరిగింది. గతనెలలో జరిగిన రోడు పమాదంలొ బస్సులోని ప్రయణికులు 30 మందికితీవ్ర గాయాలయ్యాయి ఆక్షేతగాత్రులకు వైద్యం ఎవరు చేయించలేదు. నానాఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డునుంచె కలెక్టర్, మంత్రిసీతక్క వెల్తారు. కాని జలగలంచకు మోక్షం లబించడం లేదు. మేడారం మినిజాతరం సమీపింస్తుంది జాతరంసమయంలొ వాహనాలు రెండులైన్లలొ వస్తాయి. ప్రమాదాలుబాగ జరుగుతాయి. అదికారులు ఇప్పుడేదుష్టి పెడితె బాగుంటుంది. వాహనం అదుపుతప్పిందంటె వాగులొ పడవల్సిందే అనెచందంగ జలగలంచరోడ్డు ఉందంటున్నారు. జలగలంచవద్ద వాహనంబోల్తా పడిందనితెలవగానె తాఢ్వాయి పోలీసు వెల్లిభయటకు తీసిపంపించడం వంటిసేవలు అందిస్తున్నారు.

# మండలం లో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు...**

**గ్రామపంచాయతీ ఈ.ఓ రమాదేవి తో సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..**



**ఏటూరునాగారం రూరల్ డిసెంబర్ 20(ప్రభాతవార్త)** .మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి అయుబ్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, కర్ల అరుణ తో కలసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం గ్రామంలో ఉన్న నిరుపేదలైనా అర్హులకు ఏ రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన నియమ నిబంధనలు అన్నీ కూడా అధికారులు చూస్తూ అర్హులైన వారిని గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి విడుతల వారీగా ఇస్తారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో అధికారులకు సర్వేలో సహాయ సహకారములు అందించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము కొత్త సంవత్సరంలో 2025లో నిరుపేదల, రోజువారి కూలీల సంక్షేమం కోసం నెలకు వెయ్యి రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తుందని, రైతులు పడుతున్న బాధలను చూసి దరణి స్థానంలో భూభారతిని తీసుకుని వచ్చే రైతుల బాధలను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్స్ కె రంజిత్, ఇర్సవడ్ల కిరణ్, మాజీ వార్డు మెంబర్ శివాలయం డైరెక్టర్ వలస తిరుపతి, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, బీసీ సెల్ టౌన్ ఉపాధ్యక్షులు రాంలాల్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్ పాల్గొన్నారు.

# రేగులగూడెం ఏజెన్సీ విద్యార్థులకు దాతల విరాళం

*మంగపేట డిసెంబర్20, ప్రభాతవార్త.*



ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి విద్యార్థికి చదువు అందించాలని, వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంగపేట విద్యాశాఖాధికారి శ్రీమతి పోదెం మేనక అన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో రోడ్డు మార్గం కూడా సరిగా లేని రేగులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉన్న 35 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పోదెం మేనక కమలాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ సందర్శించి ఇంతటి మారుమూల ఏజెన్సీ గ్రామం అయిన రెగులగూడెం పాఠశాలలో విద్యార్థులకు దాతలు అందించినవాటిని పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా శుభం ఈవెంట్ ఆర్గనైజర్ మంతెన మనోజ్ రెడ్డి గారు వారి కూతురు పుట్టిన రోజు సందర్భంగా 5000/రూ విలువైన ఆటవస్తువులు మరియు టీఎల్ఎం చార్ట్స్ ను విద్యార్థులకు అందించడం జరిగింది.ఆచంట వెంకట శ్రీనివాస్ రావు, రమేష్ వారి యొక్క తండ్రి ఆచంట కృష్ణారావు గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు 5000 విలువైన స్కూల్ బ్యాగ్స్,నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిల్స్ అందించడం జరిగింది. విశాల హృదయంతో విరాళం అందించిన దాతలకు మండల విద్యాశాఖ మంగపేట తరపున కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు సహాయం అందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాని ఉపాద్యాయులు రాజు జడ్ పీహెచ్ మంగపేట ఉపాద్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,క్రాంతి,ప్రవీణ, మాతంగి మధు,సతీష్,శ్రీధర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

**అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలి : ప్రజా సంఘాల డిమాండ్.**

**ప్లకార్డులతో నిరసన, దిష్టిబొమ్మ దహనం.**



**వాజేడు ప్రభాత వార్త** అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (గితిబిళీ)రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రం లో ఆదివాసీ గిరిజన సంఘం, ఐద్వా, ఏ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించిన అనంతరం దామోదర్ మాట్లాడుతూ.. హెంమంత్రి అమిత్ షా రాజీనామా చేయా లని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది అంబేద్కర్పై మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొన సాగిస్తున్న లక్షలాది మంది అణగారి నవర్గాల వారికి జరిగిన అవ మానమని అన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయన్నారు. అమిత్ షా, బీజేపీ నేతలు ఆలోచనలు కులతత్వంతో కూడుకున్నవని, రాజ్యాంగం పట్ల వారికి గౌరవం లేదని మరోసారి రుజువైందని అన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్, బీజేపీ తరచుగా వ్యక్తం చేసే అసహనం.. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో ఇద్వా జిల్లా అధ్యక్షురాలు బచ్చల సౌమ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బచ్చల కృష్ణ బాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పూనెం కృష్ణ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పెదం రమాదేవి,జెజ్జరీ ఆదినారాయణ,సీత తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# పోలీసుల ఇంటింటి తనిఖీలు


*ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 20(ప్రభాత వార్త).*



మండల కేంద్రంలోని ఐటిడిఏ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో శుక్రవారం ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ సిబ్బంది ఉదయం తెల్లవారుజామున ముమ్మరంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఇంటి యజమానులు అద్దెకు ఉంటున్న వారి వివరాలు ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు. వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, తెలియని వారికి ఇండ్లు అద్దెకు ఇవ్వవద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**లబ్ధిదారునికి చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**



**ఏటూరునాగారం రూరల్ డిసెంబర్ 20(ప్రభాతవార్త).** మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన బొగ్గుల రామకృష్ణ 83000/ రూపాయల గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులైన బొగ్గుల సావిత్రి, నర్సయ్య లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి గుండ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, శివాలయం ఆలయ చైర్మన్ మడుగూరి ప్రసాద్, మాజీ వార్డు నెంబర్ కె రంజిత్ కుమార్, పడిదాల హనుమంతు, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, ఇర్సవడ్ల కిరణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఇరవేణి రాంలాల్, గంపల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 20(ప్రభాతవార్త).** మండలంలోని రామన్న గూడెం గ్రామంలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా అక్కడి యువతకు వాలీబాల్ కిట్ నెట్టు మరియు వాలీబాల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ కేవలం క్రీడల వల్లనే యువత శారీరకంగా, మానసికంగానే దృఢంగా ఉంటారని, యువత క్రీడల్లో కూడా రాణించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తమ వంతు సహాయ సహకారాలు చేస్తామని యువతకి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దొడ కృష్ణ గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన ఘనత కాంగ్రెస్‌దే

### లోకసభ ఎన్నికల్లో ఓడించినది కాంగ్రెస్ : జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి మాచర్ల కుమార్

*బీమదేవరపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్సే అని బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ అగ్రహించారు. శుక్రవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో పార్లమెంట్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి స్థానం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికే వదిలేసాము అని అన్నారు. ఫేక్ గాంధీ కుటుంబ మూడు తరాల వారసులకు భారతరత్న లభించింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని 90వ దశకంలో అంబేద్కర్ కు భారతరత్న దక్కిందని అన్నారు. అంబేద్కర్ మరణించినప్పుడు ఢిల్లీలో అంత్యక్రియలకు స్థలాన్ని కేటాయించకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గు సేటు అని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వహంలోనే పార్లమెంట్ సెంటర్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి చోటు దక్కిందని పంచ తీర్థాల పేరుతో 5 స్మృతి వనాలను ఢిల్లీలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ఘనత బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు

# ఇంద్రమ్మ ఇండ్ల సర్వే పగడ్బాదిగా జరుగాలి..

### జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని చింతపల్లి గ్రామపంచాయితీ లో సర్వేను పరిశీలించి న జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని, లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని వారు సూచించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రముతో పాటు చింతపల్లి వివిధ గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్క దరఖాస్తూను కూడా వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యు మెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లతో సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జగత్ సింగ్ ఎంపీడీవో విజయ్ కుమార్ ఆర్ ఐ సదానందం మొదలగు వారు పాల్గొన్నారు



# ఎల్కతుర్తి ఎస్సై సస్పెన్స్ పై భిన్న అభిప్రాయాలు...

### తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘటన తోనే తెరపైకి...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో గత రెండు ఏండ్ల నుండి విధులను నిర్వహిస్తున్న గోదారి రాజ్ కుమార్ పై పోలీసు బాస్ అంబర్ కిషోర్ షా పోలీసు కమినరేట్ నుండి ఎస్సై పై పోలీస్ స్టేషన్ కు సస్పెన్షన్ ఆర్డర్ వచ్చినట్లు అధికారులు తెలిపినప్పటికీ సస్పెన్షన్ ఆర్డర్ పై మండల ప్రజలు భిన్న అభిప్రాయాలను సేకరిస్తూ . కొంత మంది నాయకులు ప్రధానమైన పార్టీ నాయకులతో చాలా సన్నితంగా ఉండేవారని దాన్ని జీర్నించుకోలేక కొన్ని ప్రధానమైన పార్టీ నాయకులైన సిపిఐ బిజెపి టీ అర్ ఎస్ పనే అన్నట్లు కొంతమంది అనగా రూలింగ్ పార్టీ నాయకులె అన్నట్లు ఆరోపణలు చేసినప్పటికీ ఈ విషయం పోలీస్ అధికారి దృష్టికి ఎస్సై పై సస్పెన్షన్ వేటి పడిందని ప్రజలు తెలియజేస్తున్నారు ఎస్సై గారు కొంతమంది మాత్రమే ప్రెడ్లి పోలీస్ విధానాన్ని అనుసరించే వారని కొంతమంది ఆరోపణ కానీ పోలీస్ విధులను సక్రమైన పద్ధతిలో నే జరిపారని కొంతమంది వాదన తెలిపినప్పటికీ కొన్ని ప్రధానమైన పార్టీల నాయకుల తో సనితంగా ఉండి కొన్ని పార్టీ లతో ఉండకపోవడం వల్లనే ఇలాంటి వి జరిగి ఉండవచ్చని కొన్ని పార్టీల నాయకులు తెలిపినప్పటికి ఎస్సై పట్టించుకోవడము లేదని కొన్ని రాజకీయపార్టీలు అనడం రాజకీయ పార్టిలవలన ఎస్సై రాజ్ కుమార్ పై సస్పెండెడ్ చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి మండల కేంద్రంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు అనగాఈ మధ్య తహసీల్దార్ కార్యాలయంలో. భూమి విషయములో సిపిఐ రాష్ట్ర నాయకునిపై జరిగిన దాడుల వెనుక సీపీఐకి చెందిన ఐఎస్ఎఫ్ నాయకుని విషయములో కొంత జాప్యం జరుగగా వారు ఫిర్యాదు చేయడం వల్ల నే ఈ ది జరిగిందని కొంతమంది కొన్ని పార్టీ వాళ్లే చేసి ఉంటారని ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేస్తున్నప్పటికీ మొత్తం మీద స్థానిక ఎస్సై గోదావరి రాజకుమార్ పై సస్పెన్షన్ వేటు పడిందని పోలీసు వర్గాలు తెలిపినప్పటికీ వాస్తవంగా ఆరోపణలు చేయడం వల్ల పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి స్థానిక ఎస్ఐ రాజకుమార్ పై అబ్జర్వేషన్ లో ఉన్నట్టుగా ఆరోపణలు ఉన్నాయి వాస్తవానికి ఈ ఆరోపనలతో నిజం కావడంతో అతనిపై శుక్రవారం సస్పెన్షన్ వెట్ పడిందని ప్రజల ఆరోపిస్తున్నారు....

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలి..

### అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.మేకల చేరాలు డిమాండ్.

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి మాట్లాడిన విధానాన్ని బట్టి తప్పుగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి పదవిలో ఉండి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అవమానించడం సరికాదని అమిత్ షా వెంటనే భారత దేశ పౌరులకు క్షమాపణలు చెప్పాబలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు కొనియాడుతూ ఉంటే బిజెపి పార్టీ నాయకులు మంత్రి పదవిలో ఉండి అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు ఆయనను వెంటనే బర్తరఫ్ చేసి భారతదేశానికి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేకల చేరాలు నాయకులు తూముల సదానందం తోపాటు ఎమ్మార్పీఎస్ నాయ కులు దళిత సంఘ నాయకులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు...

# కార్మిక భవన ఇంటి నెంబర్ రద్దు చేసింది నన్నపునేని హయాంలోనే

### ఆరోపించిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ

*డిసెంబర్ 20, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్*

వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ తన తప్పులు కప్పి పుచ్చుకోవడానికి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారని సమావేశంలో ఆయన మాటలు విడ్డూరంగాను సామెతలు పొడుపు కథలు బ్రహ్మాండంగా వేసారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. అజాంజాహి వర్కర్స్ యూనియన్ భవనం యొక్క ఇంటి నెంబర్ ఆయన మేయర్ గా వున్న సమయంలోనే రద్దు చేయించాడని ఆరోపించారు. మాంగల్య షాప్ మాల్ కు మధ్యవర్తిగా వ్యవహరించింది ఆయనేనని.. ఆయన మేయర్ గా వున్న సమయం లోనే కార్పొరేషన్ కార్యాలయం నుండి వర్కర్స్ యూనియన్ భవనానికి సంబంధించిన ఇంటి నెంబరు మాయమైందని .. అంతేకాకుండా అజంజాహి మిల్లు యూనియన్ ఎంవిఆర్ఎస్ కార్యకలాపాలను పోలీసులను అడ్డుకొని యూనియన్ ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర చేసింది మాజీ ఎమ్మెల్యే అని ఆరోపించారు.. సమావేశంలో ఆయన అన్నట్టుగా పుష్ప1 గా వ్యవహరించింది మాజీ మేయర్, ఎమ్మెల్యే నరేందర్ అయితే.. పుష్ప2 గా మంత్రి భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వ్యవహరించి ప్రజలను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. జిల్లా లీగల్ సెల్ అథారిటీ లో కేసును రాజీ కుదిర్చింది పుష్ప1.. అయితే లీగల్ సెల్ అథారిటీ 2024 ఆగస్టు లోనే మాజీ ఎమ్మెల్సీ తో రాజీ కుదిరాక కాసం షాపింగ్ మాల్ యజమాని కబ్జా పై వచ్చారు. కొండా మురళీ భూమి పూజ చేయడానికి వచ్చినందున కాశీబుగ్గ ప్రజలకు కార్మిక లోకానికి ఓ దుర్ధినం అని అన్నారు. అసలు మాజీ మేయర్, ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్ కారణంగానే అజంజాహి మిల్లు యూనియన్ విశ్రాంత కార్మికులు గోస పడుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను నమ్మించి మోసం చేసిన అసలు సూత్రధారి మాజీ ఎమ్మెల్యే నరేందర్ అని కాశీబుగ్గ ప్రజలు విమర్శిస్తున్నారని అన్నారు.



# టస్సర్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

టస్సర్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెరికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న టస్సార్ పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. టస్సార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలుపై నివేదిక అందించాలని ఆదేశించారు. టస్సార్ పట్టుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నప్పటికీ అనుకున్న మేరకు మార్కెటింగ్ జరగడం లేదని అన్నారు. మార్కెటింగ్ పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టస్సార్ చేనేత వస్త్ర కార్మికులకు ఇచ్చే రాయితీలను అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టస్సార్ పట్టు కాయలు ఎండబెట్టుటకు కావాల్సిన ఫ్లాట్ ఫారాల నిర్మాణానికి కావలసిన పాలనా పరమైన అనుమతులకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక మహిళా బృందాలకు టస్సార్ పట్టు దారం తీయుటలో అవసరమైన మెళకువలు కొరకు శిక్షణా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలకు దారం తీయడానికి కావల్సిన అధునాతన మిషన్లను అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ జాయింట్ డైరెక్టర్ అనసూయ, హార్టికల్చర్ అధికారి సునీల్, సూపరిండెంట్ రాజు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన . జిల్లా నాయకులు హింగే భాస్కర్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో జిల్లా నాయకులు హింగే భాస్కర్ మాట్లాడుతూ గుడ్డేలుగులపల్లి గ్రామానికి చెందిన ఎడ్డే శంకర్ రావు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న హన్మకొండ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్ పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో అద్దె మనోహర్, బాపూరావు, శ్రీకాంత్, వరికేల మనోహర్ రావు, హింగే రవీందర్, టెంకురాల రాజు, శ్రీధర్, వెంకటేష్, రమేష్, శ్రావణ్, భాను తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

## వరంగల్ పట్టణంలోని 18వ డివిజన్ లేబర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్.

*డిసెంబర్ 20, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్*

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని, లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్లో నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్లో నమోదు చేస్తున్నారు. శుక్రవారం వరంగల్ పట్టణంలోని 18వ డివిజన్ లేబర్ కాలనీ ప్రాంతంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఒక్క దరఖాస్తును కూడా వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని,



ప్రజలు సైతం అవసరమైన డాక్యు మెంట్లను సిద్ధం చేసుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లతో సహకరించాలని సూచించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలు నమోదుకు ఎంత సమయం పడుతోంది.. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు.. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను అడిగారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్లు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు.




ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని.. తప్పిదాలకు తావులేకుండా వివరాలు సేకరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు సర్వే పారదర్శకంగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట కార్పొరేటర్ వస్కుల బాబు, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యు ఎంసీ కాశిబుగ్గ సర్కిల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడానికి అనుమతులు రద్దు చేయండి

*డిసెంబర్ 20, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్*

గ్రేటర్ వరంగల్ ములుగురోడ్ లోని ఇండస్ట్రీయల్ కారిడార్ అక్రమ కట్టడానికి సంబంధించిన అనుమతులను రద్దు చేయాలని ఇండస్ట్రీకారిడార్ స్థానికులు ఇండస్ట్రి రిజినల్ ఆఫీస్ లో మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అక్రమకట్టడం గూర్చి పూర్తి వివరణ కోరుతూ టీజీఎస్ఐఐసి తోపాటు, వీరిలి వారిని ఆర్టిఐ ద్వారా వివరణ కోరగా అక్కడ నిర్మించ తలపెట్టిన అక్రమ కట్టడానికి సంభందించిన అనుమతి పత్రాలు లేవని వారు వివరణ ఇవ్వడం జరిగింది.. ఆర్టిఐ కాపీని జత చేస్తూ సంబంధిత అధికారులను కలిసి ఈ అక్రమ నిర్మాణం పై సమగ్ర విచారణ చేసి ఆ అక్రమ కట్టడానికి సంభందించిన అనుమతులను రద్దు చేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోరు తిరుపతి, సుధన్, మార్క సునీల్, మహేందర్, కుమార్, ఏ.రాధ, టి .భాగ్యమ్మ , స్థానికులు పాల్గొనడం జరిగింది.



# అమిత్ షా పై అట్రా సిటి కేసు నమోదు చెయ్యాలి.

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**ఖబర్దార్ బిజెపి పాలకుల్లారా అమిత్ షా ఒక చరిత్ర హీనుడు....**

**దళిత సంఘాలు...**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రములో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రాసేన రెడ్డి అంబేద్కర్ రాష్ట్ర నాయకులు మేకల చేరాలు ఆధ్వర్యములో స్థానిక పోలీస్ స్టేష న్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ కింద కేసు నమోదు చేయాలని నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంటు సమావేశాలలో జరిగిన చర్చలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలను దళిత సంఘాలు కాంగ్రెస్ నాయకులు తప్పుపట్టాయి అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమిత్ షా చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు బిజెపి చేస్తున్న వ్యతిరేక చట్టాలను దళిత సంఘా లకు వ్యతిరేకంగా ఉన్నాయని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను తుంగలో తొక్కే విధంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న కొత్త చట్టాలను వ్యతిరేకిస్తున్న క్రమములో వాటిని తీసుకురావడం కోసం అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు ప్రపంచ దేశాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ దేవుడని మొక్కుచున్న క్రమంలో అమిత్ షా అంబేద్కర్ పై అలా మాట్లాడడం సరైనది కాదని ఈ సందర్భంగా అన్నారు అంబేద్కర్ కనిపించే భగవంతుడు అని అన్నారు రాజ్యాంగ నిర్మాతను అలా మాట్లాడడం బిజెపి ప్రభుత్వానికే చెల్లుతుందని రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం మంటగలిపే రోజులు వస్తాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు సంతాజి గోలీ రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ శనిగరం వెంకటేష్ పాక రమేష్ దా రమేష్ శ్రీకాంత్ ముప్పు మహేందర్ రాజన్న గౌడ్ గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో పాటు దళిత నాయకుల నాయకులు మేకల. చేరాలు తూముల సదానందం సాతూరి వెంకన్న సాతురి. రాజమోళి గొర్రె థామస్ తదితరులు పాల్గొన్నారు..



# వరంగల్ వార్త

# సేవకు మారు పేరు వన్నాల కుటుంబం

**పేద విద్యార్థికి వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం డాక్టర్ వన్నాల వెంకటరమణ**

*డిసెంబర్ 20, ప్రభాతవార్త వరంగల్ క్రైమ్*

తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజా సేవతో పాటు వైద్యరంగంలోనూ పేదలకు సేవలందిస్తూ ప్రతి ఒక్కరు చదువుకోవాలనే సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి చదువుకునే వందలాది పేద విద్యార్థులకు తాను అండగా ఉంటూనే తన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు ఎంతో బాసటగా నిలిచి వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న మహోన్నత వ్యక్తి సమైక్య వ్యాక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ వన్నాల వెంకటరమణ. ఈ సందర్భంగా వరంగల్ నగరానికి చెందిన



మార్గం సత్యం అనారోగ్యంతో శుక్రవారం మరణించగా వారి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన వీరు తన తల్లితో సహ మేనమామ ఇంటి వద్ద కేసముద్రంలో నివాసం ఉంటున్నారు. తన కుమారుడు మార్గం చరణ్ పాఠశాల ఫీజు కట్టలేని పరిస్థితిలో సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ను సంప్రదించడం జరిగింది. వెంటనే వ్యాక్ సమైక్య పౌండేషన్ జనరల్ సెక్రెటరీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ విద్యార్థి చదువు నిమిత్తం పది వేయల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. చదువుకోవాలని సంకల్పంతో ఉన్న ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువుల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో వారిని ప్రోత్స హించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 600 పైగా కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం ద్వారా వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు కూడా చేయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారు డాక్టర్ వన్నాల వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి భాగం హరిశంకర్, జిల్లా కార్యదర్శి గడల కుమార్, భాజాపా యువమోర్చా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎంఈఓ ను సన్మానించిన టస్మా

*భీమదేవరపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎం. సునీత రాణిని టస్మా నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రోజున టస్మా నాయకులు ఎంఈఓ సునీత రాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛి ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలతోనే పాఠశాలను నిర్వహించాలని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండబత్తిని రాజేశం,బెరు యాదగిరి, దస్తరి ఉమామహేశ్వర్ ,చెప్యాల గోపాల్ రెడ్డి, మల్లేశం తదితర టస్మా నాయకులు పాల్గొన్నారు



# రాష్ట్ర ప్రభుత్వం హామీలపై గళం ఎత్తినందుకే కేసులు

**- బీఆర్ఎస్ నాయకులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపై గళం ఎత్తినందుకే కావాలని కేసులు నమోదు చేస్తున్నారని, ఈవిషయం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికి తెలుసునని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్లసురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, బీఆర్ఎస్ పార్టీ జనగామ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి, బీఆర్ఎస్ నాయకురాలు గాడిపెల్లి




ప్రేమలతారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పార్ములా ఈ-రేసుపై కేటీఆర్‌ను ఎ1 నిందితుడిగా చేర్చుతూ ఏసీబీ అధికారులు కేసుపెట్టడంపట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వారు విమర్శించారు. పార్ములా ఈ రేసుపై కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఈసందర్భంగా ఏసీబీ ద్వారా ఎ1గా చేర్చడం పట్ల వారు వ్యవహరిస్తున్న తీరు బీఆర్ఎస్‌నాయకులను తొక్కిపెట్టే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్‌పార్టీ గళం ఎత్తినందుకు కావాలనే కేసులు నమోదు చేస్తు భయాందోళనకు గురిచేస్తున్నారని, ఈకేసుల విషయంపట్ల రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు మేలు

**- నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మట్టపల్లి వెంకటేశ్వర్లు**

*జనగామ టౌన్, డిసెంబరు20 ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించిన తెలంగాణ భూభారతి భూమి హక్కుల రికార్డు కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు మట్టపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు కొత్త ఆర్ఓఆర్ చట్టం రైతులచుట్టం అనే నినాదంతో భూధర్, గ్రామస్థాయిలోని రెవెన్యూ సేవలు చట్టబద్ధహక్కుల నమోదు భూసమస్యలకు శాశ్వత పరిష్కారం సాదా బైనామాల క్రమబద్ధీకరణ పకడ్బందీగా మెడిటేషన్ భూరికార్డుల సవరణ భూహక్కుల కల్పన ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో మేలుజరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా భూ సమస్యలు తీరడంతో పాటు వ్యవసాయ భూములు కాకుండా గ్రామకంఠం ఆపాది భూములకు కూడా చట్టబద్ధత కల్పించి రుణాలు పొందే విధంగా చట్టాన్ని ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరెవిన్యూ గ్రామానికి ఒక ఉద్యోగిని నియమించడం వల్ల మళ్లీ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగుతో పండుగ వాతావరణం నెలకొంది అని చెప్పారు. రెవెన్యూశాఖ బలోపేతమై ప్రజలకు రైతులకు సేవలు అందించే విధంగా అందుబాటులో ఉంటాయని మళ్లీ రామరాజ్యం వచ్చినట్లు ఉంటుందని తెలంగాణలో భూ వివాదాలు లేకుండా వాటిని పరిష్కరించేందుకు ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం ద్వారా సామాన్య రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు సైతం కుల, నివాసం, ఆదాయం ధ్రువీకరణలు త్వరగా అందించే విధంగా వీలుంటుందని ప్రతి చిన్నపనికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈ విధానం తీసుకురావడానికి గౌరవిస్తున్నామని తెలిపారు.

## పాత గన్ని బస్తాలతో రైతుల ఇబ్బందులు

**-తూకంలో తేడా వస్తుందేమోనని ఆందోళన**

*బయ్యారం,డిసెంబర్20,ప్రభాతవార్త:*



బయ్యారం మండలంలో 17ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అందులో 10సొసైటి, ఏడు ఐకెపి సెంటర్లు నిర్వహిస్తున్నాయి. రైతులు ధాన్యం ఆరబోసి తాలు, మట్టి లేకుండా జల్లెడ పట్టిన తర్వాత నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సెంటర్లకు పాత గన్ని బస్తాలు పంపించడం వలన అందులో 60శాతం బస్తాలు చిరిగి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంటా పెట్టే సమయంలో ధాన్యం జారుతుండగా చిరిగిన రంధ్రాల్లో గడ్డిపెట్టి బస్తాలను లారీలకు ఎక్కిస్తున్నారు. లారీ ఎక్కించే క్రమంలో రంధ్రాల గుండా ధాన్యం పడిపోతుందని తద్వారా మిల్లర్లు లారీ వే బ్రిడ్జి పెట్టేసమయంలో తూకంలో తేడా వస్తుందేమోనని రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం కొత్త గన్ని బస్తాలను అందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు, కూలీలు కోరుతున్నారు. అధికారులు కొన్ని సెంటర్లలో పాత గన్ని బ్యాగులు ఇచ్చి మరికొన్ని సెంటర్లలో కొత్త గన్ని బ్యాగులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

## పనిచేసిన ప్రాంతంపై ధాతృత్వం చాటిన పోలీస్ అధికారి

*రఘునాథపల్లి, డిసెంబరు20 ప్రభాతవార్త :*



చాలామంది తాము పనిచేసిన చోటును బదిలీపై వెళ్లగానే మరిచిపోతుంటారు.. ఇది వారి ఉద్యోగరీత్యా ఎక్కడెక్కడో వృత్తిని నిర్వహిస్తుంటారు. కానీ తాను పనిచేసిన చోటు ప్రాంతంపై మక్కువపెంచుకొని ఆ ప్రాంతానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు విహారయాత్రకు వచ్చిన విషయం తెలుసుకొని వారికి భోజన సదుపాయాలు అందించారు ఓపోలీస్ అధికారి ఆయనే సీఐ పులి రమేష్. విజ్ఞాన విహార యాత్రలో భాగంగా రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన చారిత్ర కట్టడమైన రామప్ప, లక్నవరం, మల్లూరుదేవస్థానం, భోగత జలపాతం, మేడారం తదితర ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల ఆహారంకోసం గతంలో జనగామ జిల్లాపై మమకారంతో సీఐ పులి రమేష్ విద్యార్థిని విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎంసీ చైర్‌పర్సన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సీఐ రమేష్ అభిమానానికి గాను కృతజ్ఞతలు తెలియచేశారు.

## జనగామ పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఏసీపీ

*జనగామ టౌన్, డిసెంబరు20 ప్రభాతవార్త :*

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులపట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని జనగామ ఏసీపీ కె.పార్థసారథి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జనగామ పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ పార్థసారథి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్‌శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులపట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నిజాయితీతో పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.









## మున్సిపాలిటీగా స్టేషన్‌ఘన్‌పూర్

**- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు19 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘనపూర్‌ను మున్సిపాలిటీగా కావాలనేది స్థానిక ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అసెంబ్లీ వేదికగా స్టేషన్‌ఘనపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడంపట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి స్టేషన్‌ఘనపూర్ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదములు తెలిపారు.

## వీఎస్ఆర్‌నగర్ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ అందచేత

*బచ్చన్నపేట, డిసెంబరు20 ప్రభాతవార్త :*



విఎస్ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రముఖ వ్యాపార వేత్త దాస నర్సయ్య ఎల్ఈడి టీవీ అందచేశారు. శుక్రవారం మండలంలోని విఎస్ఆర్‌నగర్ గ్రామంలోని విఎస్ఆర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త దాసనర్సయ్య వారి కుమారుడు దాస అరుణ్ తేజ జన్మదిన సందర్భంగా పాఠశాలకు అవసరమైన రూ.40వేల విలువైన కలర్ స్మార్ట్ ఫోన్ ఎల్ఈడి టీవీని అందచేశారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ఇలాంటి దాతలు ముందుకు రావాలని, ఈ సందర్భంగా దాత నర్సయ్యకు అభినందనలు తెలుపుతూ అరుణ్ తేజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. దాతల సహాయంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, తమ పాఠశాలకు టీవీని బహుకరించిన దాస నర్సయ్యకు పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు దాస్యం వెంకట కృష్ణ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట వ్యాపారవేత్త పి.రమేష్, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దీపారాణి, కట్కూర్ ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ హాజీరా, పాఠశాల ఉపాధ్యాయులు పి.రాజేందర్‌కుమార్, విఎస్ఆర్‌నగర్ గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హెల్పర్లకు అండగా ఉంటాం

*మరిపెడ,డిసెంబర్20,ప్రభాతవార్త:*

గత 60సంవత్సరాలుగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగ్వాడి కేంద్రాల్లో హెల్పర్లుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హెల్పర్లకు ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని మరిపెడ ప్రాజెక్టు సిడిపిఒ మారిపెల్లి ఎల్లమ్మ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో పదవీవిరమణ పొందిన 24మంది హెల్పర్లను శాలువాలతో సత్కరించి షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన హెల్పర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చూస్తామన్నారు. ఆసరా పెన్షన్ వచ్చేలా సంబందిత అధికారులతో మాట్లాడి ఇప్పిస్తామని భరోసా కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. ఎసిడిపిఒ రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు రాధ, రాజ్యలక్ష్మి, పద్మ, ఉషా, రాణి, సాకేర, రాణి, శ్రీలత, శ్రీదేవి, కవిత, అంగన్వాడి టీచర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల వారోత్సవాల అవగాహన సదస్సు

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

నర్సంపేట మండలం గురిజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ చంద్రకళ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వన ప్రేమ అవార్డు గ్రహీత పర్యావరణవేత్త మరియు వినియోగదారుల ఉద్యమ నాయకుడు రాయబోస్ మాట్లాడుతూ మనకు కావలసిన వస్తువులు గాని సేవలు గాని అన్నీ మనమే సమకూర్చుకోలేము కాబట్టి పరస్పరం సమాజంలోని ఇతరుల నుండి



నగదుతోగాని, ఆన్లైన్లో గాని డబ్బులు చెల్లించి వస్తువులను సేవలను పొందలన్నారు. ఈ విధంగా పొందిన మనకు వస్తువులలో కల్తీ గాని నకిలీ గాని మోసం గాని అసౌకర్యంగానే జరిగినప్పుడు మనకు ఆ వస్తు సేవలను అందించిన వారు బాధ్యత రహితంగా పట్టించుకోనప్పుడు మనకు శ్రీరామరక్షగా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం రక్షణనిస్తుందని భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం, ఓట్ ఆఫ్ థాంక్స్ తెలుపగా ఉపాధ్యాయులు బి.రమేష్, ఎం.రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు. తర్వాత పాఠశాల తరపున వినియోగదారుల విద్యార్థుల క్లబ్ 30మందితో ఏర్పాటు చేశారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో అర్హులను గుర్తించేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణ సర్వే కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం నారక్కపేట గ్రామంతో పాటు ముచ్చింపుల తండా గ్రామంలో ఇంటింటికి ఇందిరమ్మ సర్వే నిర్వహిస్తూ స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది. సర్వే పారదర్శకంగా జరుగాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక మాజీ సర్పంచ్ ఆంగోతు పూల్‌సింగ్, వీరన్ననాయక్, రఘునాయక్, సుదర్శన్ శ్రీరాముల భద్రయ్య, సర్వన్, మదనాచారి, రమేష్, సుమన్, కుమారస్వామి, వద్లూరి రమేష్, రాజేందర్, మల్లయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపడానికి పిలుపునిస్తే పోలీసులు ఆటో యూనియన్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. అరెస్టుకు గురైన నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీను, గౌరవ సలహాదారులు పేడం వెంకటేశ్వర్లు, మాదన్నపేట అడ్డా అధ్యక్షుడు నరసయ్య, కరుణాకర్, సాయి, ప్రేమలను విడుదల చేయాలని పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వారిని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని మోసపోయారని మహాలక్ష్మీ పథకంతో ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని రేవంత్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో 28 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్ర వైద్య సేవలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని చెన్నారావుపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు వైద్యాధికారిని డా.సరోజ తెలిపారు వారంలో ప్రతి శుక్రవారం ప్రజలకు నేత్ర వైద్య చికిత్సలు ఉచితంగా చూడబడుతాయన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం నర్సంపేట డివిజన్ నేత్ర వైద్యులు రాజేంద్ర, పిహెచ్‌సిలో రోగులను పరీక్షించి సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. రోజువారి వైద్య సేవలతో పాటు అందుబాటులో ఉన్న కంటి పరీక్షలను ప్రజలు వినియోగించు కోవాలన్నారు. సిహెచ్‌వో భద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఇరానీ కేఫ్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎస్‌కే షఫీక్ అంగడిసెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఫాతిమా ఇరానీ కేఫ్‌ను పిసిసి సభ్యులు పెండెం రామానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెండెం రామానంద్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్‌బాయ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు డిష్‌బాబా, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఉచిత పశువైద్య శిబిరం

*నెక్కొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని బంజరుపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధిసంస్థ, పశుసంవర్ధక సశాక వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక పశువైద్యాధికారి డా.డి.మమత, ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడెలు, పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరానకు స్థానిక పశువైద్యాధికారి డా.డి.మమత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 83 పశువులు రాగా 55 ఎదకు రాని, 23 దూడలకు నట్టల నివారణ మందులు, 5 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో ఎల్ఎస్‌కే మురళి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కే.రఘువీర్, గోపాలమిత్రలు, రావుల రాజు, రామరాజు, ఎన్.బిక్షపతి, పశుమిత్రలు కే.శారదా, బి.చిన్ని, గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

## కేంద్ర హోమ్‌మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానపర్చిన కేంద్ర హోమ్ మంత్రి హమీద్‌షా తక్షణమే తన పదవికి రాజీనామా చేసి అంబేద్కర్‌తో పాటు భారత ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నేల్, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే మేటి మాదావిగా గుర్తించబడ్డ మహామహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి హమీద్‌షా అవమాన పర్చడం శోచనీయమన్నారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అణుచిత వాఖ్యలు చేయడం దళితులపై వివక్ష చూపడమే అని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్రమోడి హోమ్‌మంత్రి హమీద్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, ఆంగోతు వీరన్న, పవన్, ప్రశాంత్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

*నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఎన్ఎంఆర్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం(ఏఐసిటియు) వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నర్సంపేటలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పేరు పోయాయని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని నెలకు 26వేల వేతనం ఇవ్వాలని, వృద్ధాప్యం పైబడిన కార్మికులకు రిటైర్డ్ బెనిఫిట్స్ కింద 5లక్షలు చెల్లించాలన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రిటైర్డ్ అయిన కార్మికులకి ఆసరా పెన్షన్ కల్పించాలన్నారు. 10 సంవత్సరాల సర్వీస్ ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించి పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు.

## సిద్దార్థలో సెమీ క్రిస్మస్ వేడుకలు

*చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్‌రెడ్డి క్రైస్తవ ఉపాధ్యాయ బృందంతో కలి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభువైన యేసు క్రీస్తు చూపిన మార్గంలో అందరు సత్ప్రవర్తనగా మార్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. హెచ్ఎం అండెం కురుణాకర్‌రెడ్డి, క్రైస్తవ ఉపాధ్యాయులు బాలరాజు, మేకల విష్ణు, నవీన్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసులను ఎత్తివేయాలి

*భూపాలపల్లి, డిసెంబర్20, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై ఏసిబి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ధర్నాలో పాల్గోన్నారు. ఈ క్రమంలో పోలీసులు ఆందోళనను అడ్డుకొని ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి తదనంతరం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరాల జాబితాలో చేర్చిన ఘనత కేటిఆర్‌కు దక్కుతుందని, ప్రవేట్ సంస్థ



ద్వారా ఫార్ములా ఈ కార్ రేసును నిర్వహించాలని చూశారని అన్నారు. అనివార్య కారణాల వలన ప్రవేట్ సంస్థ ఈ కార్ రేస్ నుండి తప్పుకుంటే ఫార్ములా ఈ కార్ రేసు ఎక్కడ హైదరాబాద్ నుండి వెళ్లి పోతుందనే ఉద్దేశ్యంతో హెచ్ఎండిఏ చట్టాల పరిధిలో ఫార్ములా ఈ కార్ రేసుకు నిధులను కేటాయించటం జరిగిందన్నారు. ఫార్ములా ఈ కార్ రేసు ద్వారా హైదరాబాద్ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయికి పెరిగిందని, తెలంగాణ గ్రాండ్ ఇమేజ్‌తో పాటు ఆర్ధికపరంగా రూ. 700 కోట్లు లాభం వచ్చిందని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల గురించి ఎప్పుడు ప్రశ్నించినా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారే తప్ప జనరంజకమైన పాలన చేయటం చేత కావటం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్ తదితర నాయకులు పాల్గోన్నారు.

## భూ వివాదాలు, రియల్ ఎస్టేట్ భూముల కూల్చడాలు, ఆక్రమనలతో అట్టుడుగు తున్న మండల కేంద్రం

### పోలీసులకు తలనొప్పిగా మారిన వివాదాలు.

*చిట్యాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో భూ వివాదాలు , రియల్ ఎస్టేట్ల గందరగోళం తారాస్థాయికి చేరుకుంది. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 58,59,60,61 ల లోని సుమారు ఆరు ఎకరాల భూమిని తాకట్టు అనంతరం బ్యాంకు అధికారులు సింగిల్ టెండర్ల ద్వారా ప్రకటన జారీ చేశారు. ఇందులో పాల్గొన్న జమ్మికుంటకు చెందిన బడా వ్యాపారులు టెండర్ల ద్వారా కైవసం చేసుకున్నట్లు తెలుస్తోంది. వ్యాపారస్తులు ఆ స్థలంలో బౌండరీలు, ఏర్పాటుచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నించారు. ఈ నేపథ్యంలో వ్యాపారస్తులు ఏర్పాటుచేసిన బౌండరీలను భూమి యజమాని బుధవారం రాత్రి ట్రాక్టర్ తో కూల్చివేతలకు పాటుపడి నట్టు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు అందినట్లు పోలీసు అధికారులు తెలిపారు. భూమి యజమానికి టెండర్ల ద్వారా పోయిన భూమి లో అదనంగా తనకు రెండు నుండి మూడు ఎకరాల భూమి ఉన్నట్లు బాధితుడు ఈ ఘర్షణకు పాల్పడినట్లు తెలుస్తుంది. సింగిల్ టెండర్ల ద్వారా మహాలక్ష్మి తో పాటు మరి కొంతమంది వ్యాపారస్తులు భూమిని కైవసం చేసుకున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. భూమిని ఆధీనంలోకి తీసుకున్న వ్యాపారస్తులు భూమిలోకి రంగ ప్రవేశం చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు ఉపక్రమించారనీ స్థానికులు చెబుతున్నారు. అయితే భూమి యజమాని స్థానిక రైతుల వద్ద నుండి పత్తిని కొనుగోలు చేసి రూ 6 కోట్ల వరకు అప్పులు చేసినట్లు బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. తమ డబ్బులు చెల్లించే వరకు భూ యజమానికి చెందిన కాకతీయ కాటన్ ఇండస్ట్రీని బ్యాంక్ అధికారులు అమ్మ వద్దని గగ్గోలు పెట్టారు. ఇదే క్రమంలో కాటన్ మిల్లును కోల్పోయిన భూ యజమాని ఆరు ఎకరాల భూమిని సైతం సింగిల్ టెండర్లతో కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కైవసం చేసుకోవడం, అందులో కార్యకలాపాలు సాగించడంతో మండిపడిన యజమాని రాత్రి వేళలో ట్రాక్టర్ సహాయంతో బౌండరీలను కూల్చివేయడం వివాదాలకు దారితీసింది. వ్యాపారస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మహాలక్ష్మి తో పాటు వ్యాపారస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూ యజమాని ప్రసాద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సివిల్ ఘర్షణలు పోలీసులకు తలనొప్పిగా మారాయి. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ప్రసాద్ పోలీసులను కోరినట్లు తెలిసింది. కాగా ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.



## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

*కురవి,డిసెంబర్20,ప్రభాతవార్త:*



భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినికాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే లేకుండా హోంశాఖ పదవి ఎక్కడి నుండి వచ్చేదని ప్రశ్నించారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్‌ను కించపరుస్తూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాని అదేవిదంగా పార్లమంట్ నుండి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవిరే మోహన్‌రావు, చిన్నం గణేష్, వీరన్న, లక్ష్మయ్య, దైద భద్రయ్య, మలిశెట్టి వేణు, తుకారంనాయక్, వీరభద్రం, లక్ష్మణ్, అనిల్, లక్ష్మణ్‌నాయక్, లాలా, రమేష్, బాలు, వెంపటి శ్రీను, నాగేశ్వరరావు, వీరయ్య, నాగన్న, మోహన్, నాగన్న, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణితం అన్ని శాస్త్రాలకు మూలం

*మహబూబాబాద్ రూరల్,డిసెంబర్20,ప్రభాతవార్త:*

గణితం అన్ని శాస్త్రాలకు మూలం అని కంబాలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు అన్నారు. శ్రీనివాసర రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందురోజు శుక్రవారం పాఠశాలలో గణిత మేళ, ముగ్గుల పోటీ, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణితం పట్ల ఆసక్తిని పెంచుకొని సాధన చేయడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకొవచ్చన్నారు. ప్రాథమిక స్థాయి నుండి చతుర్విద ప్రక్రియలు నేర్చుకుంటే గణితంపై పట్టు సాదించవచ్చన్నారు. 60మంది విద్యార్థులు గణిత ప్రాజెక్టులు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాద్యాయులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి, కాసం శ్రీనివాస్‌రావు, అల్లి సతీష్‌కుమార్, ఉపాద్యాయ బృందం విష్ణువర్ధన్, సోహెన్‌బి, ఉప్పలయ్య, తిరుపతి, శిభారాణి, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

## అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*భూపాలపల్లి/ భూపాలపల్లి రూరల్ డిసెంబర్20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గణేష్‌చౌక్ నుండి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యంను గురువారం రాత్రి సిఐ నరేష్‌కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీలత సిబ్బందితో కలసి పట్టుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సంఘటన స్థలంకు చేరుకుని టాటా మీని వ్యాన్‌లో సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యంను తరలించే ప్రయత్నంలో అడ్డుకొని వాహనంను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఇట్టి రేషన్ బియ్యంను పెద్దాపూర్‌కు చెందిన మూల రమేష్, పల్లే గణేష్ అనేవారు భూపాలపల్లి పట్టణంకు చెందిన రాజు సూచన మేరకు రేషన్ బియ్యంను సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు తెలుపగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీలత తెలిపారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్20, ప్రభాతవార్త*



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాద్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి ఏఐఎస్ఎఫ్ నాయకులను భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లు, గురుకులాలులో ఫుడ్ పాయిజన్ అయి చనిపోతున్న రేవంత్‌రెడ్డి సర్కార్ పట్టించుకోవటం లేదన్నారు. నూతన జాతీయ విద్యా విధానంను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, పోతుల పవన్, మెట్లు అనిల్‌కిరణ్, పంగ మహేందర్, గుడికందుల లక్ష్మణ్, జంపాల పవన్ తదితరులు పాల్గోన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

### మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్.

*చిట్యాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త ;*



బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మండలంలోని జడల్ పేట, నైన్ పాక గ్రామాలలో బూత్ కమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆ యాం లో పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం జడల్ పేట బూత్ నంబర్ 110 అధ్యక్షుడిగా తీగల వంశీ, ప్రధాన కార్యదర్శిగా నల్ల మల్లారెడ్డి, లాభార్తి ప్రముఖ గాలి శ్రీకాంత్, మనకి బాత్ ప్రముఖ బొమ్మనపల్లి శివారెడ్డి, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ కాంతాల రాజు, బి ఎలిఎ 2 ప్రముఖ బొమ్మనపల్లి కోటేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు . అలాగే నైన్ పాక బూత్ నంబర్ 87 అధ్యక్షుడిగా ఉమ్మనవేని రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం నరేష్, లాభార్తి ప్రముఖ దేవర మల్లికార్జున్, మనకి బాతు ప్రముఖ యాదన్న రాజకుమార్, వాట్సప్ గ్రూప్ ప్రముఖ దేవర జయకృష్ణ, బి ఎల్ ఎ 2; ప్రముఖ నిజంగా రాజ్ కుమార్ , కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# కేటీఆర్‌పై కేసులు అప్రజాస్వామికం

**-కాంగ్రెస్ పాలకులు తమ కక్షపూరిత విధానాలు మార్చుకోవాలి**

**-మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి**



మహబూబాబాద్,డిసెంబర్20,(ప్రభాతవార్త):

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డారని క్షక్ష్యపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై పలు కేసులు నమోదు చేసిందని కాంగ్రెస్ పాలకులు అభివృద్ధిపై దృష్టిపెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టాలనే దురాలచనలో ఉన్నారని వారి విధానాలను మార్చుకోవాలన్నారు. ఈ రేసింగ్‌లో ఎటువంటి అవక తవకలు జరుగలేదని అలాంటివి జరిగి ఉంటే అట్టి డబ్బు కేటీఆర్ ఖాతాలోకి, ప్రైవేట్ వ్యక్తుల ఖాతాలోకి వెళ్లలేదని సదరు కంపెనీ ఖాతాలోకి వెళ్లడం జరిగిందన్నారు. హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా కాంగ్రెస్ పాలకులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి కక్ష్యపూరిత చర్యలకు పాల్పకుండా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి హైద్రాబాద్ ఇమేజ్‌ను పెంచాలని కోరారు. కరోనా సమయంలో ప్రపంచం మొత్తం నిద్రపోతుంటే కేటీఆర్ మాత్రం హైద్రాబాద్‌లో ఉన్న ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించి ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూశారని గుర్తుచేశారు. కేటీఆర్ దూరదృష్టితో హైద్రాబాద్‌ను అభివృద్ధి చేశారని అన్నారు. 4కోట్లతో అనేక బిడ్జిలు నిర్మించిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుం దన్నారు. దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి నిర్మించారని అన్నారు. గత పదేండ్లలో ఐటి మంత్రిగా ఉన్న కేటీఆర్ హైద్రాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చేశారని కొనియాడారు. వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, మురళీధర్‌రెడ్డి, మార్నేని రఘు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## కష్టపడితే సాదించలేనిది ఏది లేదు

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్20,(ప్రభాతవార్త):



విద్యార్థులు కష్టపడితే సాదించలేనిది ఏది లేదని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. ఈ నెల 14,15,16తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన చెకుముకి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో జిల్లాకు చెందిన పెద్దవంగర మండలం చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.లుకేష్, ఆర్.రవి, కీర్తన్, వర్షిత్‌లు ఆంగ్ల మాద్యమంలో మొదటిస్థానం సాదించగా శుక్రవారం వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాహితి శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ప్రతాపని మంగపతిరావు, కన్వీనర్ ఆగుర్తి సురేష్, పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎ.విజయ్‌కుమార్, గైడ్ టీచర్ యుగందర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రైల్వే లైన్ పనులు సరే ప్రత్యమ్నాయ మార్గమేది

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్20,(ప్రభాతవార్త):

జిల్లాకేంద్రంలో రైల్వే మూడవ లైన్ పనులు చేస్తున్న సందర్భంగా ప్రజలు అటు ఇటు వెళ్లడానికి ప్రత్యమ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తున్నారా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మహబూబాబాద్ రైల్వే అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాగా రూపాంతరం చెందిన తర్వాత మానుకోటలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయని మానుకోటను రెండుగా చీలుస్తున్న రైల్వే లైన్ దాటడానికి అండర్ బ్రిడ్జి, లాస్ట్ గేట్ మాత్రమే ఉన్నాయన్నారు. ప్లై ఓవర్ బ్రిడ్జి గ్రామానికి దూరంగా ఉండడంతో ఉన్నా లేనట్లే అన్నారు. మూడవ లైన్ ముంచుకొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ విస్తరణ పనుల్లో భాగంగా లాస్ట్‌గేట్, అండర్‌బ్రిడ్జి బంద్ చేసినా కురవి రైల్వేగేటు తెరిస్తే కొంత ఉపశమనం ఉంటుందన్నారు. ఇట్టి విషయంపై రైల్వే అధికారులు ప్రత్యమ్నాయ మార్గాలు చూడాలని కోరారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సూర్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ కమ్మగాని కృష్ణమూర్తి, సాయికిరణ్‌నేత, అక్తర్, రమేష్, రుద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్20,(ప్రభాతవార్త):




సమగ్ర శిక్ష ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని గత పది రోజల నుండి చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలుబెట్టుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా తమకు ఇచ్చిన హామి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. వంటావార్పుకు మహబూబాబాద్‌కు చెందిన ఫ్రూట్ శంకర్ వంట సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దవంగర టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్, తొర్రూరు పిఆర్‌టియు మండల అధ్యక్షులు విప్లవరెడ్డి, ఉపాద్యాయ సంఘం నాయకులు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపేందర్ కుటుంబానికి పిఆర్‌టియు చేయూత

బయ్యారం,డిసెంబర్20,(ప్రభాతవార్త):

మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయులు సండ్ర ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాధంలో మృతిచెందగా శుక్రవారం దంతాలపల్లి పిఆర్‌టియు మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాద్యాయ కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, దంతాలపల్లి మండల అధ్యక్షుడు రాగిరి చంద్రశేఖర్, గోడిశాల రఘు, మహేందర్‌రెడ్డి, కీర్తి రాంబాబు, గుగులోతు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఎన్నిక

మహబూబాబాద్,డిసెంబర్20,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా మందుల శ్రీరాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుమ్మడి లక్ష్మీనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాజ రంగారెడ్డి, రాష్ట్ర సెక్రటరీ గిరిధర్‌గౌడ్, రాష్ట్ర ట్రెజరి తుకారం లకు అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు లచ్చిరాంనాయక్, సెక్రటరీ తుమ్మ వెంకటేశ్వర్లు, సమ్మెట వెంకటేశ్వర్లులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గేజిటెడ్ ప్రధానోపాద్యాయుల సమస్యల పరిష్కారంకై తనవంతు కృషిచేస్తామన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్20,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 24వ వార్డు లెనిన్ నగర్‌లో మున్సిపాలిటి నిధులతో సైడ్ కాలువ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని 36వార్డుల్లో 24వ వార్డు గణనీయమైన అభివృద్ధి చెందిందని అదేవిధంగా వార్డు పరిధిలో ఇంటింటికి భగీరథ నీళ్లు, సెంటర్ డివైడర్ పనులు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠదామం, ఇందిరానగర్ కానీలకు చెందిన ప్రాథమిక పాఠశాల, నందమూరి నగర్‌కు చెందిన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్లు, ప్రతి ఏరియాలో సిసి రోడ్ల నిర్మాణం తదితర 90శాతం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు 24వ వార్డు అభివృద్ధికి 40లక్షల పనులు ఇచ్చారన్నారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యుడు ఎంపి వద్దిరాజుల రవిచంద్ర సహాకారంతో ఈ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు మార్నేని కిరణ్, పిట్టల గోపాల్, నాగయ్య, సత్యనారాయణ, కిషోర్‌రెడ్డి, మురళి, నాగరాజు, మురళి, శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ,డిసెంబర్20,(ప్రభాతవార్త):



టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు విశ్రాంతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ తలసరి ఆదాయం పదేండ్ల కిందట 130వేల కోట్లు ఉండగా ప్రస్తుతం 340కోట్ల ఆదాయం ఉందన్నారు. పరిపాలనపై అవగాహన లేక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి అయినా ఇచ్చిన హామిలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని ఎప్పుడు ఎన్నికలు పెట్టిన టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాదించడం ఖాయం అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిచడంలో విఫలమై ప్రతిపక్ష నాయకులపై కేసులు ఎలా పెట్టాలనే దురాలచనతో ముందుకు వెళ్తున్నారన్నారు. కేటీఆర్‌పై మోపిన అభియోగంపై అసెంబ్లీలో చర్చిద్దామని చెప్పినా రేవంత్‌రెడ్డి వినడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమ వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మాజీ ఎంపిపి వెంకన్న, తాళ్లపల్లి రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

నెల్లికుదురు,డిసెంబర్ 20, ప్రభాతవార్త

డా.బిఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన అమీత్‌షా రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భస్టాండ్ సెంటర్‌లో కేంద్రమంత్రి అమీత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....డా.బిఆర్ అంబేడ్కర్‌ను కించపర్చుతూ కేంద్రమంత్రి అమీత్‌షా పార్లీమెంట్‌లో చేసిన వాఖ్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమీత్‌షాను భర్తరఫ్ చేయాలని లేని యెడల దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అద్దంకి యువసేన అధ్యక్షులు బాజాల సంజీవ,మాలమహానాడు మండల మీడియా ఇంచార్జీ శ్రీకాంత్,నాయకులు ఆసోద ప్రవీణ్,రావిరాల గ్రామ అధ్యక్షులు ఆరే



ఐలయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

నర్సింహులపేట : రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి చేసిన అవమాన వాఖ్యలకు నిరసనగా శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమీత్‌షా చిత్రపటాన్ని కాల్చివేశారు.అనంతరం వ్యవసాయ కార్మీక సంఘం,గీతా సంఘం,కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ... డా.బిఆర్ అంబేడ్కర్‌పై అమీత్‌షా చేసిన అంకారపూరితమైన మాటల పట్ల వారు తీవ్రంగా మండిపడ్డారు.వెంటనే మంత్రి పదవినుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అలువాల వీరయ్య, గునిగంటి మోహాన్,మందుల యాకుబ్ తదిరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ సెంటర్లో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో అంబేడ్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్రహోంమంత్రి అమీత్‌షాకు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యులు పాపారావు,మండల కార్యదర్శి వెంకన్నలు మాట్లాడుతూ...అమీత్‌షాను కేంద్రమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు నర్సయ్య, సత్యం, యాకమ్మ, అమీర్, ఉప్పలయ్య, చెన్నయ్య,హరీష్, యాకయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలి

నెల్లికుదురు(దంతాలపల్లి),డిసెంబర్ 20, ప్రభాతవార్త

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఓకు వినతిపత్రం అందచేశారు.శుక్రవారం గత 5సంవత్స రాలుగా పెన్షన్లు రానటువంటివారిని సమీకరించి సిపిఎం జిల్లా సభ్యులు అలువాల వీరయ్య,మండల కార్యదర్శి గునిగంటి మోహాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఎన్నికల హామీలు నెరవేర్చాలని మహిళలకు రూ.25వందలు,గ్రామ జిపి కార్మీకులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్మినేని రామేశ్వరం,వెంకటరమణ,శ్రీధర్,సోమలింగం,లక్ష్మయ్య,వీరభద్రం,బాబు, రాంబాబు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిలిపివేత

నెల్లికుదురు,డిసెంబర్ 20, ప్రభాతవార్త



నెల్లికుదురు పిఏసిఎస్ పరిధిలోని బొడ్లాడ,నైనాల గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రానికు వచ్చిన వరిధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసినందున శుక్రవారం నుండి నిలిపివేసినట్లు జిల్లా సహకార సొసైటీ ఆడిటర్ అనంద్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....బొడ్లాడ గ్రామ కొనుగోలు కేంద్రంలో 51మంది రైతుల నుండి 4780 భస్తాలను,నైనాలలో 74మంది రైతుల నుండి 7555 భస్తాలను కొనుగోలు చేయడంతోపాటు,మిల్లులకు తరలింపుతో రైతులకు ఒక్క కిలోకూడ కట్ కాకుండా మద్దతు ధరతోపాటు బొనస్‌కై,ట్యాబ్ ఎంట్రీ,ట్రక్ చిట్‌ల నమోదు చేయడం జరిగిందన్నారు.కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహాకరించిన డిసిఓ,డిసిఎస్ఓ, డిఎంలతోపాటు కేంద్రం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ సిఈఓ బందారపు యాదగిరి,పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ పథకాలపై అవగాహాణ

నెల్లికుదురు,డిసెంబర్ 20, ప్రభాతవార్త



షెడ్యుల్ కులాల ప్రజలకు జిల్లా షెడ్యుల కులముల సేవాసహకార అభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పోరేషన్ పథకాలపై మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావువే అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఎస్సీ కార్పొరేషన్‌లో ప్రధానమంత్రి అనసుచిత జాతి అభ్యుదయ యోజన పథకం కింద( పిఎం అభయ్) బ్యాంక్ అనుసందానం ద్వార సబ్సిడివ రుణాల పథకములు,స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రామలతో సహ ఎస్సీ కార్పోరేషన్ ద్వార అమలు చేయపడుతున్న వివిధ పథకాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజ్,ఏపిఎం,ఎపివో,జిపి కార్యదర్శి,అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాదిరి ప్రశాంత్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రేస్ పార్టీ

నర్సింహులపేట,డిసెంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహాకారంతో కార్యకర్తలకు కష్టకాలంలో కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన గ్రామపార్టీ ఉపాధ్యక్షులు రాసమల్ల యాకయ్య తల్లి యాకమ్మ అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ నాయకులు చిర్ర సతీష్,కాస యాకన్న,చలమల మదు, రాంరెడ్డి,బుచ్చమ్మ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బంధీగా నిర్వహించాలి

### -జిల్లా నోడల్ ఆఫీసర్ సాయి శ్రీధర్

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బంది .గా నిర్వహించాలని జిల్లా నోడల్ ఆఫీసర్ సాయిశ్రీధర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేది నుండి 22 వరకు జరిగే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్ ల్యాబ్స్‌ను క్లాస్ రూమ్‌ను తనిఖీ చేశారు. ల్యాబ్ పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. అవతవకలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ కొయ్యాడి సనత్‌కుమార్, కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, లెక్చరర్స్ పొలదుగుల సంతోష్, లయన్ ప్రవీణ్, నూనావత్ రమేష్, బోడ వెంకన్న, సునావత్ రమేష్, వరంగంటి సందీప్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు ఏఈఓ కుటుంబానికి ఆర్థిక చేయూత

నర్సింహులపేట,డిసెంబర్ 20, ప్రభాతవార్త



ఇటీవల కారు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన ఔట్‌సోర్సింగ్ ఏఈఓగా విదుల నిర్వర్తిస్తున్న మిరియాల విష్ణు కారు ప్రమాధంలో అకాల మృతి చెందగా,వారి కుటుంబాన్ని శుక్రవారం వ్యవసాయ శాఖలో విదులు నిర్వర్తిస్తున్న అధికారులు,సిబ్బంది మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు కుటుంబానికి వారు సమిష్టిగా తలాకొద్దిగా వేసుకుని తయారుచేసిన డబ్బులను జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల చేతుల మీదుగా రూ.3లక్షల 57వేల 2వందల చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు విజయచందర్,ఎంఏఓ వినయ్‌కుమార్, వీరాసింగ్ ఏఈఓలు జక్కుల బాబు,శరత్,రామకృష్ణ,రాజు,విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజను విజయవంతం చేయాలి

చిన్నగూడూరు,డిసెంబర్20,ప్రభాతవార్త



మండలకేంద్రంలో నిర్వహించే అయ్యప్ప స్వాముల మహాపడిపూజలో స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గురుస్వాములు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ నెల 22న మండలకేంద్రంలోని రామాలయం ప్రాంగాణంలో సాయంత్రం 6గంటలకు ఈ మహాపడిపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాపడిపూజ దిగ్విజయంగా నిర్వహించడానికి పలువురు ఆర్థికంగా తొడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పల్ల ఉపేందర్, నాగులపాటి శివయ్య, అయ్యప్పలు మాచర్ల నవీన్, నాగన్న, మధు, రమేష్, సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలో శుక్రవారం మల్లంపల్లి, మదిరె మందపల్లి, పీజీతండా గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల ఇండ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏర్పాటు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ సర్వేను త్వరలగా పూర్తి చేయాలన్నారు. అవకతవకలు లేకుండా సమాచారంను నమోదు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు దేవేందర్, ఎస్కే యాస్మిన్, స్రవంతి, ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆలయ కమిటీ అర్చకులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించిన దాతలు అండు రాజేంద్రప్రసాద్ రెడ్డి వనజ, గురజాల అయ్యప్ప స్వాముల గురుస్వామి మర్రి యాదగిరి, తమన్నా ఎంటర్ప్రైజెస్ వరంగల్ కీర్తిశేషులు శ్యామ శంకరయ్య జ్ఞాపకార్థం రంజిత్ రాజు,కల్లూరి రమేష్ కల్పన, కొనుకటి రాణి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు రజినీకాంత్ జన్మదినం శ్రీనివాస్ నాడెం శ్రీనివాస్ సరిత, నాంపెల్లి సుహాసిని శ్యాంప్రసాద్, వీరంటి రమేష్ రమాదేవి జన్మదినం, వేల్పుల కృష్ణ అనిత, బోగోజు రాజు కల్పన, పలకల మల్లేశ్వర్ రెడ్డి సృజన, గంట శ్రీనివాస్ రెడ్డి కోమల,కొక్కు శివ స్రవంతి, గురజాల లింగల వెంకన్నకు సునీతలు పాల్గొనగా స్వామివారి అభిషేకంలో పాల్గొని నైవేద్యం శిరస్సుపై ధరించి పదినెట్టాంబడి జ్యోతులు వెలిగిస్తూ టెంకాయాలు సమర్పించగా శరణుఘోష కీర్తనతో మాలధరస్వాములకి భక్తులకి అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శ్రీరాముల శంకరయ్య, బందారుపల్లి చెంచారావు పాల్గొన్నారు.

# భూభారతి ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

### మానుకోట ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ

### కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు రమేష్‌చందర్‌రెడ్డి

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ విశేషంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి అన్నారు. గూడూరులో శుక్రవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మురళీనాయక్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఈ సంవత్సర కాలంలో పార్టీ పెద్దల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఈ ప్రాంతంలో నెలకొని ఉన్న పలు సమస్యలపై అసెంబ్లీ ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న తీరును నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజలు హర్షిస్తూ అభినందిస్తున్నారని అన్నారు. గ్రామాల వారీగా నిర్దేశిత అభివృద్ధికి ఎమ్మెల్యే కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతున్నారని, ఇందులో భాగంగా మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరుకు కృషి చేస్తున్నారని, ఇందుకొరకు గ్రామంలోని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30 ఎకరాల స్థలాన్ని కూడా గుర్తించడం జరిగిందన్నారు. కొల్లాపురం, అప్పరాజుపల్లి వాసుల ప్రయోజనం దృష్ట్యా ఆ గ్రామాల సమీపంలోని పాకాలవాగుపై వంతెన నిర్మాణాన్ని మంజూరు చేయించే దిశగా ఎమ్మెల్యే చేస్తున్న కృషి త్వరలో నెరవేరనుందన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం నుండి అప్పరాజుపల్లి, గోవిందాపురం గ్రామాల మీదుగా నాయకపల్లి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం కొరకు రూ.17 కోట్ల నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించారని, ఆ పనులకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని అన్నారు. దీని వల్ల ఈ మార్గంలోని గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు కూడా జరుగుతాయన్నారు. పెనుగొండ నుండి తీగలవేణి మీదుగా అర్పనపల్లి వరకు కూడా రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా గూడూరు నుండి బొల్లెపల్లి వరకు ఉన్న రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా అభివృద్ధి పరచే పనుల మంజూరు కొరకు శరవేగంగా పనులు కొనసాగుతున్నాయన్నారు. గూడూరులోని సిహెచ్‌సిని 50 పడకలకు అభివృద్ధి పరచే ప్రక్రియతో పాటు గోవిందాపురం గ్రామంలో పిహెచ్‌సి మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, రాష్ట్ర వైద్యశాఖమంత్రి దామోదరరాజనర్సింహను కలిసి ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందన్నారు. మట్టెవాడకు బస్సు సౌకర్యం విషయంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్టీసీ వారు రూట్ సర్వే నిర్వహించారని త్వరలో ఈ మార్గంలో బస్సు కూడా నడపనున్నారని తెలిపారు. అదేవిధంగా మట్టెవాడ దాని పరిసర గ్రామాల్లో రైతుల వ్యవసాయ భూములకు విద్యుత్ లైన్ల మంజూరు విషయంలో నెలకొని ఉన్న సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఎన్‌పిడిఎస్ సిఎండిని కూడా కలిసి మాట్లాడారని, త్వరలో రైతులు శుభవార్త వింటారని అన్నారు. సగం ఏజెన్సీ, నాన్‌ఏజెన్సీ గ్రామాలతో కలిసి ఉన్న మండలంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు పొందలేక అనేక సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందుల తొలిగింపుకు కూడా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని రమేష్‌చందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, ఎం ప్రదీప్‌రెడ్డి, వంటి స్వామి, సమ్మెట శ్రీను, బోయినపల్లి సతీష్‌రావు, ఆర్ యాకయ్య, శ్రీనివాస్, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీకి గూడూరు విద్యార్థి

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్టుకు గూడూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థి డి దేవేందర్ ఎంపికయ్యాడు. తెలంగాణ బయలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో తన ప్రతిభను ప్రదర్శించిన దేవేందర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సదాశివ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించి మెమెంటోతో పాటు రూ.1000 బహుమతిగా అందజేసారు. కార్యక్రమంలో గైడ్ టీచర్ ఈదుల సునిత, గుంటి శ్రీనివాస్, హరిశంకర్, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పంటల అవశేషాలను కాల్చవద్దు

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పంటల అవశేషాలను కాల్చడం వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని, అలా కాకుండా ఎరువులు ఉపయోగించి వాటిని తొలిగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, మండల వ్యవసాయాధికారి ఎండి అబ్దుల్‌మాలిక్‌లు రైతులను కోరారు. ఈమేరకు వారు వరి కోత కోసిన కమతాలను సందర్శించి రైతులకు అవగాహన కలిగించే ప్రయత్నం చేసారు. ఎస్ఎస్‌పి, యూరియాను ఉపయోగించి అవశేషాలను డికంపోజ్ చేయడం ద్వారా మట్టి పుష్కలంగా తయారవడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడుతుందని, పంటల దిగుబడులను పెంచుతుందని అన్నారు. వరి కోతల తర్వాత దాని కొయ్యలను కాల్చడం వల్ల భూమిలో పోషకాలు పోతాయని, వాయు కాలుష్యం ఏర్పడుతుందని, జీవ వైవిధ్యం దెబ్బతింటుందని అన్నారు. అవశేషాలను తొలిగించడానికి ఎరువుల వాడకం, నీటి తడి పెట్టడం, రోటివేటర్లు ఉపయోగించడం చేయాలని సూచించారు. డికంపోజింగ్ వల్ల అనేక ప్రయోజనాలున్నాయని తెలిపిన అధికారులు వాటి గురించి రైతులకు వివరించారు.

## అమిత్‌షా మాటలపై మాలమహానాడు ఆందోళన

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



కేంద్ర మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని ఆరోపిస్తూ దానికి నిరసనగా మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈమేరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో చేపట్టిన కార్యక్రమంలో ధర్నా నిర్వహించారు. అంబేద్కర్‌ను అవమానించే విధంగా మాట్లాడిన అమిత్‌షాపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వీరు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా మండలంలోని పొనుగోడు గ్రామంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో అంబేద్కర్ సెంటర్‌లో మాలమహానాడు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమాల్లో మాలమహానాడు నాయకులు బెజ్జం రమేష్, చీదురు వెంకన్న, సింగుదాల వీరస్వామి, నాగెల్లి వెంకన్న, సదువాల వీరస్వామి, రఘు, సతీష్, యాదగిరి, ఉపేందర్, లక్ష్మీనారాయణ, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కేసముద్రం పిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్

కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు పట్టికలను, మందుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి పరిధిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రతి రోజు షెడ్యూలు ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణి చేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ అక్కడ మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న కిచెన్ గదిని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి చదువు పట్ల ఆసక్తితో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలు, వసతిగృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన డైట్ మెనూను ఖచ్చితంగా పాటించాలని, ప్రత్యేకాధికారులు క్షేత్రస్థాయిలో వసతిగృహాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట డిఇఓ రవీందర్‌రెడ్డితో పాటు సంబంధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటన జ్ఞానాన్ని పెంచుతుంది

కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులను క్షేత్ర పర్యటన చేయించడం ద్వారా వారికి జ్ఞాన సముపార్జన సాధ్యపడుతుందని కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రాజు అన్నారు. విలేజ్ కేసముద్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్థానిక తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతోపాటు పోలీస్‌స్టేషన్‌ను కూడా తమ క్షేత్ర పర్యటనలో సందర్శించారు. ఈసందర్భంగా ఎస్ఐ మురళీధర్‌రాజు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ గురించి పిల్లలకు వివరించారు. పోలీసులు శాంతిభద్రతలను కాపాడుతారని, సైబర్ క్రైంలో ప్రజలకు సేవలు అందిస్తారని తెలిపారు. తహసీల్, మండల పరిషత్ కార్యాలయాల్లో కూడా ఆర్ఐ సౌజన్య, ఎంపిఓ హరిప్రసాద్‌లు ఆయా శాఖల పనుల గురించి వివరించారు. ఈ క్షేత్ర పర్యటనలో హెచ్‌ఎం కె హరినాథ్, ఉపాధ్యాయులు సురేందర్, హేమలత పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన కొట్టెం వెంకన్న అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సనప సుదర్శన్, గ్రామపార్టీ అధ్యక్షుడు గడిల రమేష్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో ఎస్‌కె యాకుబ్‌పాషా, బంగారు సుధాకర్, పబ్బోజు రాజు, కృష్ణ, వెంకన్న, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖోలో కేసముద్రం విజయం

కేసముద్రం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



సిఎం కప్ జిల్లా స్థాయి ఖోఖో ఫైనల్ క్రీడల్లో కేసముద్రం జట్టు విజయకేతనం ఎగురవేసి ప్రథమ స్థానంలో నిలిచింది. స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఫైనల్స్‌లో మహబూబాబాద్ రూరల్, కేసముద్రం జట్లు తలపడ్డాయి. ఈ క్రీడలకు హాజరైన ఎంపిడిఓ క్రాంతి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసారు. సిఎం కప్ క్రీడల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. కొమ్ము రాజేందర్, శంకర్, విజయచందర్, ప్రణయ్‌ప్రభు, ఎస్ రవి, పద్మ, మధు, సరస్వతి పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి*

న్యూట్రిషన్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ, విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, పౌర సరఫరాలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో జిల్లా స్థాయి న్యూట్రిషన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార లోపాలు, వాటి పరిష్కారాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. చిన్నారుల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య సంరక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరంతర పర్యవేక్షణ, సమాచార సేకరణను కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల తల్లుల కోసం ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించాలని పేర్కొన్నారు.



ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక ఆహారం పంపిణీ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆరోగ్య బృందాల ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం పోషన్ వాటికలో భాగంగా జిల్లాలో 31 అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచాలని పంచాయితీ కార్యదర్శులు, ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించి కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుపై జాబితా ఇవ్వాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల ఎత్తు, బరువు పరిశీలించాలని అన్నారు. తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహారం అందించాలని స్పష్టం చేశారు. పిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత, పాలిచ్చే తల్లులు న్యూట్రిషన్ లోపాలను గుర్తించి ఐరన్ ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ లాంటి న్యూట్రిషన్ మందులు అందించాలని సూచించారు. నులిపురుగుల వల్ల చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని వైద్యుల సలహాలు, సూచనాలతో డి వార్మింగ్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ లో భాగంగా మన జిల్లా దేశంలోనే 12వ స్థానంలో ఉందని, కేటాయించిన 6 యాస్పిరేషన్ పారామీటర్ల లో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డిఆర్డీఓ నరేష్, సిపిఓ బాబురావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ నిర్మల, పౌర రఫరాల అధికారి శ్రీనాథ్, ఆర్డీవో మంగీలాల్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ యోచన తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖ కీర్తిప్రతిష్టలకు భంగం కలిగించవద్దు

**- వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా**

*చిల్పూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త :*

పోలీస్‌శాఖ కీర్తిప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో స్టేషన్ అధికారులు వ్యవహరించవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం చిల్పూర్ పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్ కు చేరుకున్న సీపీ అంబర్‌కిషోర్ ఝా కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతంపలకగా సాయుధ పోలీసులు గౌరవవందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా సీపీ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు,



నిందితుల అరెస్ట్, రౌడీషీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్‌లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రధానరోడ్డు మార్గంలో రోడ్డుప్రమాదాల నివారణకై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాన్స్పార్మ్ దొంగతనాల నిర్వహణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులపట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈతనిఖీల్లో ఎసీపీ మానాన్ భట్, ఘన్పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పురుగుమందు డబ్బాతో రైతు హల్చల్

**గుత్తేదారు అధికారులతో**

**వేధిస్తున్నాడని ఆరోపణ**

*ఇనుగుర్తి,డిసెంబర్ 20, ప్రభాతవార్త*

పురుగుమందు డబ్బాతో రైతు హల్చల్ చేసిన సంఘటన శుక్రవారం మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రైతు ఇస్లావత్ ఈర్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని రాముతండా పరిధిలో వీరారెడ్డిపల్లి తండానుండి రూప్లాతండాకు మధ్యలో మోరీలు గత 4సంవత్సరాల క్రితం కుంగిపోయి వచ్చిపోయ్యే వాహానాలకు ఇబ్బందులు లేకుండా నాస్వంత పొలం నుండి ఇన్ని రోజులు రాకపోకలు జరిగాయని,గత ప్రభుత్వం బిటిరోడ్ మంజూరి కాగ ఇప్పుడు కొత్త మోరీలు వేస్తున్నారు,కానీ అవి ఏర్పాటు చేసే క్రమంలో గతంలో ఉన్న మాదిరిగా కాకుండా వచ్చే వరదంతా నా పొలం మీదికి వచ్చే విధంగా మోరీలు ఏర్పాటు చేస్తున్నారని,ఈ విషయాన్ని పలుమార్లు గుత్తేదారుకు విన్నవించినా పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారులను నామీదికి పురమాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని



ఆరోపించారు. శుక్రవారం పనులు ప్రారంభించగా వరద తాకిడికి పొలం మొత్తం బురదతో నిండిపోయిందని, మోరీలు జరిపివేయాలని ఎంతచెప్పినా వినకపోవడంతో మనస్తాపానికి గురై మందు డబ్బాతో వచ్చినట్లు రైతు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై మురళీధర్‌రాజు పోలీసులను సంఘటన స్థలానికి పంపించి రైతుకు నచ్చచెప్పి మోరీలను కొంతమేర జరిపించారు. కాగ సదరు గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నాడని తండావాసులు ఆరోపించడం విశేషం.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*రఘునాథపల్లి, డిసెంబరు20 ప్రభాతవార్త :*



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం మండలంలోని రఘునాథపల్లి, ఖిలాషాపురం గ్రామపంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సమగ్రసర్వేను అధికారులు నిర్వహిస్తుండగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సర్వే జరుగుతున్న తీరును సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులతో కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సమగ్ర సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరి ఇంటికి అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించి అర్హత కలిగిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దరఖాస్తు దారుల వద్ద నమ్మించి డబ్బులు వసూలుచేస్తే వెంటనే అధికారులదృష్టికి తీసుకొనిరావాలని అయన ప్రజలకు తెలియజేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ మహమ్మద్ మోసిన్, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కంటి ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ

*మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త:*



మహబూ బాబాద్ జిల్లాలో డిప్యూటీ డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావ్ శుక్రవారం పలు కంటి ఆసుత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని మహాలక్ష్మి కంటి ఆసుపత్రి, సూర్య కంటి ఆసుపత్రులను తనిఖీ చేసి గ్రీవెన్స్‌కు సంబంధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి రికార్డులు సమర్పించాలని అన్నారు. నాలుగు కేసులకు సంబంధించి వాటిని పరిశీలించుటకు వారి యొక్క కాన్సెంట్ఫాములను ఆపరేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మరుగుదొడ్లు, బెడ్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వారి వెంట సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ గీత, సుధీర్‌కుమార్, హెల్త్ ఆఫీసర్ పిల్లి గోవర్ధన్ పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి నియంత్రణలో అందరు భాగం కావాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మురళీధర్**

*మహబూబాబాద్,డిసెంబర్20,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో నాకో, టిజిఎస్ఎసిఎస్, డియంహెచ్ సహకారంతో హెచ్.ఐ.విని నిర్మూలించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మురళీధర్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లడుతూ మహబూబాబాద్ జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చుడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. హైరిస్క్ గ్రూపులు, డ్రగ్ అబ్యూసర్లు, ఫిమేల్ సెక్స్ వర్కర్లు, ట్రాన్స్‌జెండర్లు, యం.యస్.యం గ్రూపులను గుర్తించి హెచ్.ఐ.వి నియంత్రణలో పాల్గొనాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సారయ్య, శాంతరాజు, ముస్తాక్, రమేష్, కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై ప్రభుత్వం కక్ష్యసాధింపు

### -కేటీఆర్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



కేటీఆర్‌పై ఏసీబీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ప్రభుత్వం కేటీఆర్‌పై కక్ష్యసాధింపు చర్యలకు పూనుకుందని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు లంక శివ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కేటీఆర్‌పై పెట్టిన కేసులను ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణం కోసం హైద్రాబాద్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళేందుకు మంత్రిగా కేటీఆర్ తన భాధ్యతను నిర్వహించి కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతూ .. అవినీతి లేకున్నా అవినీతి ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు అదిరేది, బెదిరేది లేదని కేటీఆర్ గళాన్ని న్యాయస్థానంలో వినిపిస్తారని, ఎటువంటి మచ్చ లేకుండా ముత్యంలా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాయపడిన కస్తూరిభా విద్యార్థినికి పరామర్శ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిభా బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఉబ్బా ప్రవళిక గత రెండు రోజుల క్రితం పాఠశాల ఆవరణలో ప్రమాదవశాత్తు కింద పడి చెయ్యి విరిగింది. కాగా ఆ విద్యార్థినికి భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆ విద్యార్థినిని దుమ్ముగూడెం మండలానికి చెందిన భద్రాచలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడి చంటిబాబు, పలువురు నాయకులు పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తమ పదవికి వెంటనే రాజీనామా చేయాలి

*చర్ల, ప్రభాతవార్త :*

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ... స్వాతంత్రం సమయంలో స్వాతంత్రం కోసం పోరాటం చేయడంతో పాటు దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి భారతదేశంలోని 140 కోట్ల ప్రజలు దేవుడిగా కొలిచే అంబేద్కర్ గారిపై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు... అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ వెనకేసుకు రావడం సిగ్గుచేటు అని అన్నారు.అమిత్ షా దేశ ప్రజానీకానికి భేషరతుగా క్షమాపణ చెప్పి అంబేద్కర్ గారిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, సుందరి సురేష్, ఆవుల పుల్లారావు,మహిళా నాయకులుమాజీ ఎంపీటీసీ మడకం పద్మ, పటేల్ వెంకటేశ్వర్లు,సల్మాన్ రాజు రాయుడు, యూత్ అధ్యక్షులు జితేందర్ నాయుడు, ఈశ్వర్, వినోద్, లోహిత్,భాస్కర్ చింతయ్య,యాలం రమేష్,దుబ్బ రాజు, ఆవుల శ్రీను, పురుషోత్తం,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రూంజా.రాజా తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటిలో మండల పద్మశాలికి దక్కిన చోటు

*గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:*

పద్మశాలీ సంఘం రాష్ట్రకమిటి నూతన కార్యవర్గంలో గార్ల మండల పద్మశాలి సంఘం అద్యక్షులు, జిల్లా ప్రధానకార్యదర్శి అలవాల రామకృష్ణకు చోటుదక్కింది. ఈనెల 17న హైదరాబాద్ లోని హరిహర కళాభవన్‌లో రాష్ట్రపద్మశాలీ సంఘం కార్యవర్గ సమావేశ నిర్వహించారు. ఈసందర్భంగా పద్మశాలీ రాష్ట్రకమిటి నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం రాష్ట్రఅద్యక్షులుగా ఎన్నికైన వల్లకాటి రాజకుమార్ రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం అసోసియేట్ ప్రసిడెంట్‌గా అలవాల రామకృష్ణను ఎన్నుకోవడం అనంతరం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి ఎంపికైన రామకృష్ణ మాట్లాడుతు నూతన రాష్ట్రకార్యవర్గంలోకి జిల్లా పద్మశాలీలకు చోటుకల్పించడంతో పాటు మండలాల నుండి పలువురుకి రాష్ట్రకమిటిలోకి తీసుకోవడం హర్షించదగ్గ విషయమని, మండలస్థాయి నుండి రాష్ట్రకార్యవర్గంలో అసోసియేట్ ప్రసిడెంట్‌గా నాపై నమ్మకం ఉంచినందుకు సంఘం అభివృద్ధి కోసం మరింత బాధ్యతను పెంచినందుకు రాష్ట్రకమిటి కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు



తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి రాష్ట్రకమిటిలోకి తీసుకోవడం కృతాభివందనాలు తెలిపారు. పద్మశాలీ ఐక్యతను, ప్రభుత్వం నుండి సంఘం పద్మశాలీలకు రావాల్సిన పథకాల అమలు కోసం జిల్లా అద్యక్షులు వేముల వెంకన్న ఆద్వర్యంలో రాష్ట్రకమిటితో కలిసి మావంతు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రనూతన కార్యవర్గంలో అసోసియేట్ ప్రసిడెంట్‌గా ఎన్నికకావడం పట్ల మండల పద్మశాలి సంఘం హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## అమిత్‌షా చేసిన వాక్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

*గార్ల, డిసెంబర్20 ప్రభాతవార్త:*




దేశపార్లమెంటు సాక్షిగా భారతరాజ్యాం రూపకర్త భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై హోంశాఖమంత్రి అమిత్‌షా చేసిన వాక్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని మండల కాంగ్రెస్‌పార్టి కార్యనిర్వహక అద్యక్షులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్ డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశప్రజలందరికి సమానహక్కులు, స్వేచ్చను కల్పిస్తు రచించిన రాజ్యాంగ నిర్మాతను అవమానించే తీరులో వాక్యలు చేయడం దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు షేక్ యాకూబ్‌పాష, జర్పుల పృద్వీరాజ్ నాయక్, భూక్య బాబులాల్ నాయక్, విఠల్‌నాయక్, మద్దివంచ గ్రామశాఖ అద్యక్షులు ఎండి నయీమ్‌పాష, బాబురావు, రాంబాబు, ఆంజనేయులు, వెంకటేష్, యుగేందర్, జావేద్, వినోద్, తదితరులున్నారు.

## పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణ శివారు జామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. 8 మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకుని పట్టణ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ. 52వేల నగదు, 6సెల్ ఫోన్లు, సీజ్ చేసినట్లు వెల్లడించారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 20,ప్రభాతవార్త:*

ప్రభుత్వ హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపహాడ్ ప్రదాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాద భావజాలం కలిగిన మతతత్వ బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలపై అదే రాజ్యసభ వేదికగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షుల నియామకం

*కురవి,డిసెంబర్20,ప్రభాతవార్త:*



మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామోజు నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తరుజి, తాట్యతండ, స్టేషన్ గుండ్రాతిమడుగు, నల్లెల గ్రామాల్లో బిజెపి పార్టీ బూత్‌స్థాయి అధ్యక్షులు లునావత్ శ్రీను, శేషగాని సరిత, తేజావత్ వెంకన్న, ఇస్లావత్ వీరన్నలను మండల సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ చీకటి మహేష్‌గౌడ్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ బూత్‌స్థాయి అధ్యక్షులు దేశంలో బిజెపి పార్టీ, ప్రధాని మోడి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపెతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవారి గోపాలమురళీకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## ఆర్ట్స్ కళాశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు నిర్వాణ విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, విద్యార్థులు ఒక స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలతో ముందుకు పోవుటకు కట్టుబడి ఉండాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం కళాశాలలోని సామాజిక శాస్త్రాల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం పెద్ద ప్రజాస్వామిక దేశమని, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కలిగిఉన్న భారతదేశంలో గడిచిన 75సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణలో అనేక సంస్కరణలు వచ్చాయని, దేశంలోని 29రాష్ట్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రాంతీయ జాతీయ అనే రెండువిధాలుగా ఎన్నికలు నిర్వహించబడేది అని, నేడు ఒకే నేషన్ ఒకే



ఎన్నిక అనే విధానాన్ని కేంద్రం ముందుకు తీసుకు వచ్చిందని, పార్లమెంటులో బిల్లు కూడా ప్రవేశపెట్టడం జరిగిందని దీనిపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువఓటర్లుగా ఒకవిధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడంలో కట్టుబడి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ క్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంజీవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్. వీరస్వామి, డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చారి, డాక్టర్ ఆదిరెడ్డి, రాజ్యాంగానికిలోబడి ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన విద్యార్థుల స్వాగతసభ నిర్వహణ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఎబివిపి శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఫిజిక్స్ డిపార్ట్మెంట్లోని ప్రొఫెసర్.వెంట్రామయ్య సెమినార్ హాల్లో స్వాగత సభ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచెర్ల.రాంబాబు, అతిథి ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్ జీవన్ మాట్లాడుతూ ఖిఖిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు. అనంతరం 202425 సంవత్సరానికి గాను ఎబివిపి ప్రముఖ్ ఏలేటి. నాగరాజు ప్రకటించారు. కేయూ నూతన కమిటీ అధ్యక్షుడు మేరుగు. సాయికుమార్ కార్యదర్శి చింతకాయల శివ తో పాటు ఉపాధ్య



క్షులను, సంయుక్త కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను, గర్ల్స్ కన్వీనర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల.ం ాజేష్,అంబాల.కిరణ్, హర్షవర్ధన్, గట్టు.ప్రశాంత్, రాజుకుమార్,మల్లేష్,సుజిత్, అరుణ్, ఉమా శంకర్,సుధాకర్, జగత్ కృష్ణ, చంద్ర శేఖర్,రాజు, ఆశోక్, ఈశ్వర్ మరియు పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి కావ్య ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరులో 436 రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నారు కొద్ది రోజుల క్రితం గుళ్ళపల్లి కావ్య మరణించడంతో నామిని అయిన భర్త శ్రీనివాస్ రెండు లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును ఆలేరు శాఖ బ్యాంకు మేనేజర్ సిహెచ్ రామకృష్ణ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకున్నట్లయితే ఖాతాదారుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర రాజేశ్వరి, వి బి కే కొమ్మ గాని సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ ఆలేరు నగర కార్యదర్శి దీపక్ చారి అన్నారు శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆలేరు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 24 25 తేదీల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర స్థితి విద్యారంగ స్థితిపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 2000 మంది కార్యకర్తలు రావడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్త బి హరీష్ కుమార్, ఆలేరు గేమ్స్ కన్వీనర్ బి సాయి, కే మనుష్, అర్జున్ ,యుగేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు



## కన్నులపండువగా యాదగిరీషుని సన్నిధిలో ధనుర్మాసోత్సవాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు కను ్నలప ాండువగా జరుగుతున్నాయి. ధన ుర్మాస ఉత్సవములో భాగంగా 5వ రోజైన శుక్రవారం వేదపండితులు మా యనై మన్ను తూశాగుం శెప్పేల ోరెం బాఎ ాయ్ పాశురాన్ని బోధించారు. మానవుడు ఈ ప్రపంచాన్ని జయించాలి అంటే ఆ భగవానుని నమ్మి వారి మాయని అర్ధం చేసుకొని మన పేరును ఊరును కాపాడుతూ ఉండాలి అని వివరించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అనే నామఘోషతో యాదగిరీషుని సన్నిధి మారుమ్రోగింది.

## కేటీఆర్ పై అక్రమ కేసులు అప్రజాస్వామ్యం

రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త

కేటీఆర్ పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం బనాయించడం తీవ్ర ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ అభివృద్ధికి హైదరాబాద్ క్రీడల అభివృద్ధికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన కేటీఆర్ పై కేసు నమోదు తీవ్రంగాహేయమైన చర్య అన్నారు. సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా నిధుల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

ప్రభాతవార్త,హనుమకొండ ( విద్యా విభాగం ) డిసెంబర్ 20 :

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ ,వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఏకశిలా పార్కు వద్ద నిర్వహిస్తున్న ధర్నా శిబిరంలో టిపిటిఎఫ్ కరపత్రాన్ని విడుదల చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరానికి హాజరైన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణలు మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వారందరికీ మినిమం టైం స్కేల్ ను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు టిపిటిఎఫ్ సమ్మెకు మద్దతుగా నిలబడుతుందని, టి పి టి ఎఫ్ కార్యకర్తలు సమ్మె విజయవంతానికి కృషి చేస్తారని తెలపడం జరిగింది. టిపిటిఎఫ్ సమగ్రశిక్ష, కెజిబివి ఉద్యోగుల సమస్యలపై కరపత్రం ముద్రించి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.సమ్మెను విఫలం చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను ఉపాధ్యాయులు తిరస్కరించాలన్నారు. తోటి ఉద్యోగ ఉపాధ్యాయులకు మద్దతుగా నిలబడాలని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. వారు ఈ సందర్భంగా ధర్నా శిబిరంలో మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్పీలు, పీజీ సీఆర్పీలు,బోధనేతర సిబ్బందికి కనీస వేతనం కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు.ఇదే స్కీములో మండల స్థాయిలో సీఆర్పీలు ,ఎంఐఎస్ కోఆర్డినేటర్లు,జిల్లా డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఇఆర్పిలు, జిల్లా స్థాయిలో ఏపీవోలు, సిస్టం ఎనలిస్టులు, టెక్నికల్ పర్సన్లు, డిఎల్ఎంటి మెసెంజర్లు ఎంతో కాలంగా హోదాతో నిమిత్తం లేకుండా అన్ని పనులు చేసుకుంటూ వస్తున్నప్పటికీ వారికి కనీసమైన వేతనం లభించడం లేదని తెలిపారు . వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. మొదటి పిఆర్సి ఇచ్చిన సిఫారసుల మేరకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదు.వెట్టిచాకిరీ విధానాన్ని శ్రమ దోపిడిని అమలు చేస్తూ పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెపై సానుకూలంగా స్పందించి వారి న్యాయమైన కనీస డిమాండ్లను పరిష్కరించే విధంగా చొరవచూపి సమ్మెను నివారించాలని సమ్మె వల్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు నష్టపోతున్నారని , విద్యారంగంలో ఉన్న అనేక రకాల పనులు నిలిచిపోతున్నాయన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎండి షఫీ, ప్రధాన కార్యదర్శి బి రఘు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే క్రాంతి కుమార్, మహిళా అధ్యక్షురాలు జి సాయిలత, వరంగల్ జిల్లా అధ్యక్షులు డి శ్రీధర్, తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, ఉద్యోగులు డి .రాజు, జ్యోతి, మనోజ, యాదగిరి, పబ్బు రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :



విద్యార్థులలో దాగివున్న గణిత ప్రతిభను వెలికితీయడానికి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో "రామానుజన్ జీవితం మరియు గణితం పట్ల ఆయన కృషి" అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లాలోని డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాలలో జరగబోయే గణిత దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రంతోపాటు మెమొంటోను విశ్రాంత ఆచార్యులు ఎస్.ఎస్.వి.ఎన్. శర్మ మరియు ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి అందజేయనున్నారు. అదేవిధంగా, మొదటి, రెండవ, మూడవ బహుమతులు సాధించిన విద్యార్థులకు ఆచార్య రాధాకృష్ణ జ్ఞాపకార్థం ఆర్థిక బహుమతులు అందజేయనున్నట్లు గణిత విభాగ ఇన్చార్జి డాక్టర్ తండు నాగయ్య తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ ఆలేరు నగర కార్యదర్శి దీపక్ చారి అన్నారు శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆలేరు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 24 25 తేదీల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర స్థితి విద్యారంగ స్థితిపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారురావడం జరుగుతుందని అన్నారు